http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 30 అక్టోబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 80088 17828**




# తెలంగాణలో కుండపోత వర్షాలు




- 8 జిల్లాలకు రెడ్ అలర్ట్
- మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు
- భారీ వర్షాలకు వరంగల్– ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు

హైదరాబాద్

మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్– ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. - మిగతా3లో





## రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ నీతి రాజకీయాలు చేయలేరా?

- అధికార పార్టీ గెలిచినా అన్ని ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు
- ప్రతిపక్ష కూటమి నేతలు ఇంత పచ్చిగా అబద్దాలు ఎందుకు చెబుతున్నారు
- తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాకూటమి నేతలు తమ మేనిఫెస్టోలో పేర్కొనడంపై రాజ్‌నాథ్ ఆగ్రహం

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మొంథా తుపాన్.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- రాష్ట్రంలో వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలి
- రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
- రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి



హైదరాబాద్

మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు తుపాన్ ఎఫెక్ట్‌పై సంబంధిత అధికారులతో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో అధిక ప్రభావం ఉందని చెప్పారు. రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి - మిగతా3లో



## ప్రధానిగా మోదీ.. బీహార్ సీఎంగా నితీశ్.. ఏ సీటూ ఖాళీగా లేదు

- కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ ఉంటారు
- బీహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారు
- లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు
- ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారు.
- దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..?

# హైదరాబాద్‌లో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్



- తెలంగాణ ప్రతిభపై విశ్వాసం, పరిపాలనపై నమ్మకానికి మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ ఒక ప్రతీక
- మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ కోసం హైదరాబాదును కేంద్రంగా ఎంచుకోవడం తెలంగాణ అద్భుత ప్రతిభకు నిదర్శనం
- జీసీసీలకు రాజధానిగా హైదరాబాద్ నిలిచింది
- మాజీ ప్రధాని నెహ్రూ మొదలుకొని ఆ తర్వాత పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి మహా నేతలు దూరదృష్టితో చేపట్టిన చర్యల మూలంగా హైదరాబాద్ కు మరింత బలం చేకూరింది

హైదరాబాద్

ప్రముఖ అంతర్జాతీయ ఫుడ్ చెయిన్ మెక్ డోనాల్డ్ తన గ్లోబల్ ఆఫీస్‌ను హైదరాబాద్‌లో తెరిచింది. టీ హబ్ సమీపంలో ఏర్పాటైన మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ప్రతిభపై విశ్వాసం, పరిపాలనపై నమ్మకానికి మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ ఒక ప్రతీక అన్నారు. మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ కోసం హైదరాబాదును కేంద్రంగా ఎంచుకోవడం తెలంగాణ అద్భుత ప్రతిభకు నిదర్శనం అన్నారు. జీసీసీలకు రాజధానిగా హైదరాబాద్ నిలిచిందన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ మొదలుకొని ఆ తర్వాత పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి మహా నేతలు దూరదృష్టితో చేపట్టిన చర్యల మూలంగా హైదరాబాద్ కు మరింత బలం చేకూరిందని డిప్యూటీ సీఎం వివరించారు. మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ నాయకత్వ బృందాన్ని, సిబ్బందిని - మిగతా3లో



## మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది

- ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తోపాటు ఏఐసీసీ నేతలకు చెప్పా
- అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే
- ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించింది
- ఇటీవల ప్రభుత్వం.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రతిపాదన పంపింది.



## ఓట్ల కోసం ప్రధాని భరతనాట్యం చేయమన్నా చేస్తారు

- ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఏదో ఒక డ్రామా ఆడుతారు
- చట్ పూజ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ యమునా నదిలో స్నానం చేస్తానని చెప్పారు
- అయితే నదిలో కాకుండా నది పక్కన ఒక కుంటను తవ్వించి, అందులో పైప్ ద్వారా స్వచ్ఛమైన నీళ్లను నింపించి స్నానం చేశారు

## ప్రధానిగా మోదీ.. బీహార్ సీఎంగా నితీశ్..

# ఏ సీటూ ఖాళీగా లేదు

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో బీహార్ రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ప్రతిపక్ష కూటమి మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్డీయే కూటమి మాత్రం ఇప్పటి వరకూ సీఎం అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో ఎన్డీయే కూటమి సీఎం అభ్యర్థి ఎవరన్నదానిపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. దీనిపై ప్రతిపక్ష కూటమి పార్టీల నేతలు బీజేపీ, జేడీయూ లక్ష్యంగా విమర్శలకు ఎక్కుపెట్టాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల విమర్శలకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కౌంటర్ ఇచ్చారు. బీహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఏ సీటూ ఖాళీగా లేదని వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ ఉంటారన్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారని స్పష్టం చేశారు. బీహార్ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్న విషయం తెలిసిందే. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.



**లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు**

ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులుగా ఉంటున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. బెగుసరాయ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా ప్రసంగించారు. దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..? అని ఓటర్లను ఉద్దేశించి షా ప్రశ్నించారు. యావత్ బీహార్‌ను ఇస్లామిక్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ఇక్కడ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పురుడుపోసుకుందని షా ఆరోపించారు. కానీ ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 100 ప్రదేశాల్లో సోదాలు చేయించి పీఎఫ్ఐ సభ్యులను అరెస్ట్ చేయించారని, అందరినీ జైల్లో పెట్టించారని అమిత్ షా తెలిపారు. మీరంతా ఆ పీఎఫ్ఐ సభ్యులను వదిలిపెట్టాలని కోరుకుంటున్నారా..? అని ఓటర్లను ప్రశ్నించారు. పీఎఫ్ఐ అనేది జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థ అని, అందుకే ప్రధాని మోదీ ఆ సంస్థపై నిషేధం విధించారని తెలిపారు. కానీ ఇప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ పీఎఫ్ఐ సభ్యులను పగటి కలల్లో విహరింప జేస్తున్నారని, తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని జైళ్ల నుంచి విడుదల చేస్తామని వారికి హామీ ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. కానీ ప్రధాని మోదీ మాత్రం భారత భూభాగంపైన ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే పనిలో ఉన్నారని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 కల్లా దేశంలో నక్సలిజం అంతం కాబోతోందని అన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**సుక్మా(బీజాపూర్):** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. వరుస లొంగుబాటు చర్యల్లో భాగంగా తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు బుధవారం(అక్టోబర్ 29వ తేదీ) లొంగిపోయారు. బీజాపూర్ జిల్లాలో 51 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 9 మంది మహిళలు కూడా ఉన్నారు. అయితే కాంకేర్ జిల్లాలో 21 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దాంతో ఈరోజు 72 మంది మావోయిస్టులు లొంగిపోయారు. గత కొన్నిరోజులుగా మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. మావోయిస్టు కీలక నేతల దగ్గర్నుంచీ కింది స్థాయిలో పని చేసే వరకూ చూస్తూ ప్రతీ రోజూ లొంగిపోతూనే ఉన్నారు. నిన్న( మంగళవారం, అక్టోబర్ 28వ తేదీ) పుల్లూరు ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, బండి ప్రకాష్‌లు లొంగిపోయారు. తెలంగాణ ఎస్ఐబీ (ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో) చేపట్టిన కీలక ఆపరేషన్‌లో ఈ ఇద్దరు మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్, తక్కళ్ళపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నలు కొన్ని రోజుల క్రితం లొంగిపోయారు. మావోయిస్టు పార్టీలో కీలక నేతలుగా ఉన్న వీరు లొంగిపోయిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టులు సైతం వారి వారిప్రాంతాల్లో పోలీసుల ఎదుట లొంగిపోతూ వస్తున్నారు. కేంద్ర బలగాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ సక్సెస్ కావడంతో మావోయిస్టులు తమ ఆయుధాల్ని వీడి



జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. కాగా, దండకారణ్యంలో పరిస్థితులు తమకు అనుకూలంగా మారాయనే నమ్మకం రాగానే 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. దళాల కదలికలపై మానవ, సాంకేతిక నిఘాతో కచ్చితమైన దాడులు చేయడం మొదలైంది. అప్పటి నుంచి ప్రతీ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు భారీ నష్టం చేస్తూ వచ్చింది. చివరకు ఆ పార్టీలో ఓ వర్గం సాయుధ పోరాటానికి సెలవు ప్రకటించి లొంగుబాటుకు సిద్ధం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ మావోయిస్టులకు అనుకూలంగా లేకపోవడంతో వారు లొంగిపోక తప్పడం లేదనేది అంగీకరించాల్సిన విషయం.

## కోట్లు కుమ్మరించారు..

# ఢిల్లీలో వర్షం కురవలేదు

**ఢిల్లీ:** ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్‌కు బ్రేక్ పడింది. కాలుష్య రాజధానిగా మారిన ఢిల్లీలో వాయు కాలుష్య భూతాన్ని తరిమి కొట్టాలని రేఖా గుప్తా సారథ్యంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్లౌడ్ సీడింగ్ ఫెయిల్ అయ్యింది. మేఘాలను చల్లబరిచి వర్షింపజేసే రసాయనాలను చల్లే విమానాలను రంగంలోకి దింపింది. ఐఐటీ–కాన్పూర్ సహకారం, సమన్వయంతో నిన్న (అక్టోబర్ 28, మంగళవారం) రాజధానిలో మేఘావృత గగనతలంలో మేఘమథన క్రతువుకు శ్రీకారం చుట్టింది. మరికొన్ని రోజుల పాటు ఈ విమానాలు రసాయనాలను వెదజల్లే ప్రక్రియ కొనసాగుతుందని కూడా ప్రభుత్వం వెల్లడించింది. అయితే, మేఘాల్లో తగినంత తేమ లేకపోవడంతో వర్షం కురవలేదు. దీంతో ఈ ప్రక్రియను రాష్ట ప్రభుత్వం నిలిపివేసింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తోంది. వర్షించని మేఘాల నుంచి చినుకులు కురిసేలా చేసే ఈ ప్రక్రియను సాధారణంగా క్లౌడ్–సీడింగ్ అంటారు. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ.3.21 కోట్లు కేటాయించింది. అయితే, ఇది వాయు కాలుష్యానికి తాత్కాలిక ఉపశమనంగా పనిచేస్తుందని, ఖరీదైన ఈ ప్రక్రియను శాశ్వత పరిష్కారంగా భావించకూడదని పలువురు పర్యావరణవేత్తలు అంటున్నారు. ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మనీంద్ర అగర్వాల్ ఇవాళ(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ద్వారా కృత్రిమ వర్షం రాలేదు కానీ భవిష్యత్తు ప్రయత్నాలకు ముఖ్యమైన సమాచారం లభించిందని తెలిపారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన 15 మానిటరింగ్ స్టేషన్ల ద్వారా సేకరించిన



డేటా ప్రకారం, %ాపీ 2.5,ాపీ% 10 మలినాల స్థాయిల్లో 6%–%10 శాతం తగ్గుదల కనిపించిందని ఆయన చెప్పారు. కాగా, ఢిల్లీ స్థానిక ప్రాంతాలను కృత్రిమ వర్షాలతో తడిసి ముద్దచేసేందుకు ప్రత్యేక విమానాలు మంగళవారం(అక్టోబర్ 28) కాన్పూర్ నుంచి బయల్దేరాయి. ఢిల్లీలోని బురారీ, నార్త్ కరోల్ బాగ్, మయూర్ విహార్ వంటి ప్రాంతాల మీది మేఘాలపై ఈ విమానాలు సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ మిశ్రమాలను చల్లాయి. దాదాపు 20 శాతం తేమ ఉన్న మేఘాలను కృత్రిమ వర్షాల కోసం ఎంపిక చేశారు. సెస్నా రకం విమానం ఒక్కోటి 2%–%2.5 కేజీల బరువైన రసాయన మిశ్రమాన్ని వేర్వేరు చోట్ల వెదజల్లింది. దాదాపు 8 ప్రాంతాల్లో క్లౌడ్%–%సీడింగ్‌ను చేపట్టారు.



### ప్రైవేటు బస్సులో రూ.కోటి సీజ్

**బెంగళూరు:** గోవా నుంచి బెంగళూరుకు అక్రమంగా ప్రైవేట్ బస్సులో కోటి రూపాయలను తరలిస్తుండగా ఉత్తర కన్నడ జిల్లా కారవార%–%గోవా సరిహద్దులోని మజాళి చెక్‌పోస్ట్‌లో పోలీసులు పట్టుకున్నారు. చెక్‌పోస్టులో పోలీసులు తనిఖీలు చేయగా గోనె సంచిలో దాచిన నోట్ల కట్టలు లభించాయి. బెంగళూరుకు చెందిన కల్లేశ, రాజస్థాన్‌కు చెందిన బమరరామ్‌లు ఈ డబ్బు తరలిస్తున్నారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కల్లేశ, బరమరామ్‌లు గోవాలో ఓ వ్యక్తి నుంచి నగదు తీసుకొని బెంగళూరుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. చిత్తాకుల పోలీసులు నగదు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు.

### రఫేల్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి గగన విహారం



**ఢిల్లీ:** దేశ ప్రథమ పౌరురాలు, భారత రాష్ట్రపతి, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము రఫేల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. హర్యానాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి ద్రౌపది ముర్ము రఫేల్‌లో గగన విహారం చేశారు. వాయుసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ప్రత్యక్షంగా వీక్షించారు. ఇక, గతంలో నాటి రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం, ప్రతిభా పాటిల్ సైతం తమ హయాంలో వేర్వేరు యుద్ధ విమానాల్లో ప్రయాణించారు. అయితే, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకులను పాక్ ముష్కరులు అత్యంత పైశాచికంగా దాడి చేసి ప్రాణాలు బలిగొనడం తెలిసిందే. దీనికి ప్రతిగా పాక్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధవిమానాలను సైన్యం అత్యంత సమర్థవంతంగా వినియోగించింది. ఇంతటి కీలకమైన బాధ్యతలు నిర్వర్తించిన యుద్ధ విమానంలో రాష్ట్రపతి ముర్ము ప్రయాణించారు. రాఫెల్ యుద్ధ విమానంలో ముర్ము సహ పైలట్‌గా పాల్గొన్నారు. గతంలో నాటి రాష్ట్రపతులు ఏపీజే అబ్దుల్ కలాం, ప్రతిభా పాటిల్ సైతం తమ హయాంలో వేర్వేరు యుద్ధవిమానాల్లో ప్రయాణించారు. 2006 జూన్ 8వ తేదీ సుఖోయ్%–%30ఎంకేఐ యుద్ధ విమానంలో కలాం ప్రయాణించారు. 2009 నవంబర్ 25న పుణె సమీపంలోని లోహెగావ్ వైమానిక స్థావరం నుంచి అదే సుఖోయ్%–%30ఎంకేఐ విమానంలో ప్రతిభా పాటిల్ ప్రయాణించారు. ముర్ము సైతం అస్సాంలోని తేజ్‌పూర్ వైమానిక స్థావరం నుంచి అదే విమానంలో ప్రయాణించి యుద్ధ విమానంలో ప్రయాణించిన మూడో రాష్ట్రపతిగా, రెండో మహిళా ఉపరాష్ట్రపతిగా రికార్డ్ నెలకొల్పారు. ఫ్రాన్స్‌లోని దిగ్గజ విమానయాన రంగ సంస్థ దస్సాల్ట్ ఏవియేషన్ వారి రాఫెల్ యుద్ధ విమానాలను భారత్ కొనుగోలుచేసి 2020 సెప్టెంబర్‌లో అంబాలా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో భారత వాయుసేనకు అందించింది. ఫ్రాన్స్ నుంచి తొలి విడతగా ఐదు రాఫెల్‌లు 2020 జూలై 27న భారత్‌కు ఎగిరొచ్చాయి. వాటిని 17వ స్క్వాడ్రాన్ అయిన 'గోల్డెన్ ఆరోస్'లో భాగస్వాములుగా చేర్చారు

### ఓట్ల కోసం ప్రధాని భరతనాట్యం చేయమన్నా చేస్తారు




బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష కూటముల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు రసవత్తరంగా మారాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకరిపై ఒకరు పోటాపోటీగా దూషణలకు దిగుతున్నారు. తాజాగా దర్భంగాలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల్లో లబ్దిపొందడానికి ఏదో ఒక డ్రామా ఆడుతారని రాహుల్‌గాంధీ విమర్శించారు. చట్ పూజ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ యమునా నదిలో స్నానం చేస్తానని చెప్పారని, అయితే నదిలో కాకుండా నది పక్కన ఒక కుంటను తవ్వించి, అందులో పైప్ ద్వారా స్వచ్ఛమైన నీళ్లను నింపించి స్నానం చేశారని తెలిపారు. ఈ చర్య ద్వారా యమునా నదిలో మురుగు నీరు ప్రవహిస్తుందనే నిజాన్ని దేశానికి తెలియజెప్పారని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోసం ప్రధాని ఈ డ్రామా ఆడారని, అయితే కుంటలోకి స్వచ్ఛమైన నీళ్లను వదిలేందుకు ఏర్పాటు చేసిన పైపు ఫొటో బయటపడటంతో ఆ డ్రామా బెడిసికొట్టిందని రాహుల్ చెప్పారు. తర్వాత జరిగే ప్రధాని ప్రచార సభలో ఓ 200 మంది లేచి ఓట్ల కోసం డ్యాన్స్ చేయాలని ప్రధానిని కోరితే వెంటనే డ్యాన్స్ మొదలవుతుందని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ ఏకంగా భరతనాట్యమే చేస్తారని ఆయన విమర్శించారు.

**అంబానీ, అదానీలకు ఆస్తులు కట్టబెట్టడమే అభివృద్ధా?**

'బడా వ్యాపారవేత్తలైన ముకేశ్ అంబానీ గౌతమ్ అదానీలకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెట్టడమే అభివృద్ధా..?' అని కాంగ్రెస్ అగ్ర నేత లోకసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భంగాలో మాట్లాడిన రాహుల్‌గాంధీ.. మోదీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. భూమిలేని నిరుపేదలకు భూమి ఇవ్వడానికి భూమి కొరత ఉన్నదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెబుతున్నారని, మరి అదే నిజమైతే అదానీకి ఒక్క రూపాయికే కట్టబెడుతున్న భూమి ఎక్కడిదని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. అది బీహార్ రైతుల భూమి కాదా..? అని ప్రశ్నించారు. అంబానీ, అదానీ కావాలనుకుంటే భూమి దొరుకుతుందని, రెండు నిమిషాల్లో రైతుల నుంచి లాక్కుని వారికి కట్టబెడుతారని ఆరోపించారు. కానీ పేద రైతు తన బిడ్డ ఉపాధి కోసం భూమి అడిగితే బీహార్‌లో భూమి ఎక్కడుందని అమిత్ షా దబాయిస్తున్నారని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. ధారవిలో ఎంతో మంది బీహారీలు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని, అయితే లక్షల కోట్ల విలువ చేసే ఆ భూమిని లాక్కుని మోదీ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అదానీకి కట్టబెట్టిందని విమర్శించారు. మోదీ సర్కారు దృష్టిలో అభివృద్ధి అంటే ఇదేనని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. అంబానీ, అదానీలకు ఆస్తులను కట్టబెట్టడమే అభివృద్ధి అని విమర్శించారు. బడా వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తీసుకున్న కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడమే అభివృద్ధి అని మండిపడ్డారు.

### రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్ నీతి రాజకీయాలు చేయలేరా..?



బీహార్ ప్రతిపక్ష కూటమి మహాగఠ్‌బంధన్‌లోని ప్రధాన పార్టీల నాయకులైన రాహుల్‌గాంధీ, తేజస్వియాదవ్ లాలూప్రసాద్ యాదవ్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. వారు నీతి లేని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాకూటమి నేతలు తమ మేనిఫెస్టోలో పేర్కొనడంపై రాజ్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం సాధ్యమేనా అని ప్రశ్నించారు. బీహార్‌లో సుమారుగా 2.70 కోట్ల ఇండ్లు ఉన్నాయని, అన్ని ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం ఎలా సాధ్యమని అన్నారు. అధికార పార్టీ గెలిచినా అన్ని ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని రాజ్‌నాథ్ చెప్పారు. ప్రతిపక్ష కూటమి నేతలు ఇంత పచ్చిగా అబద్దాలు ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. ఇవాళ బీహార్‌లోని బార్హ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్, లాలూ యాదవ్‌లకు నీతిమంతమైన రాజకీయాలు చేయడం రాదా..? అని ఎద్దేవా చేశారు.

# కీలక దశకు ఉప ఎన్నిక పోరు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ విజయం సాధించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక చర్యలు చేపట్టారు. ప్రతి డివిజన్‌కు మంత్రులు బాధ్యతలు కేటాయించారు. రహమత్‌నగర్ డివిజన్ బాధ్యతలను కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేపట్టనున్నారు. బోరబండ డివిజన్ సీతక్క, మల్లు రవి.. వెంగళరావునగర్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి.. సోమాజిగూడలో శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్.. షేక్‌పేట్‌లో కొండా సురేఖ, వివేక్.. ఎర్రగడ్డలో దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు.. యూసుఫ్‌గూడలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పగించారు.తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోరు కీలక దశకు చేరుకుంది. గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారంలో వేగాన్ని గణనీయంగా పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల వ్యూహంలో భాగంగా, నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా సీనియర్ మంత్రులకు ప్రచార బాధ్యతలను అప్పగించారు. మంత్రులను ముఖ్య ప్రచారకులుగా నియమించి.. అన్ని ప్రాంతాలను ముమ్మరంగా కవర్ చేసేలా నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ప్రచార బృందాలను పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు అప్పగించిన డివిజన్ల వారీగా ప్రచార బాధ్యతలు ఇలా ఉన్నాయి. షేక్ పేట డివిజన్‌లో ప్రాంతంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి , కొండా సురేఖ ప్రచార బాధ్యతలు స్వీకరించారు. యూసుఫ్ గూడ డివిజన్ ప్రాంతంలో



మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

# ఎరుపు రంగు బట్టలు వేసుకోవద్దు

**అదిలాబాద్ :** తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో పులి సంచారంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. ప్రజలు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని, ఉదయం 10 తర్వాతే బయటకు వెళ్లి, సాయంత్రం 5 లోపు ఇళ్లకు చేరాలని హెచ్చరికలు జారీ చేశారు. పులి దాడి ఘటనలు భయపెడుతుండటంతో, రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికి జంకుతున్నారు. అధికారులు గస్తీ ముమ్మరం చేశారు. ప్రజలు ఒంటరిగా బయటకు వెళ్లవద్దని పులి కనిపిస్తే.. అరవాలని సూచిస్తున్నారు.తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని జిల్లాల ప్రజలకు అటవీ శాఖ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. వారు ఎరుపు రంగు దుస్తులు ధరించవద్దని సూచించారు. అలానే ఉదయం 10 గంటల తర్వాతే బయటకు వెళ్లాలని.. సాయంత్రం 5 గంటల లోపు ఇళ్లకు చేరాలని సూచిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అధికారులు రాత్రింబవళ్లు గస్తీ కాస్తున్నారు. మరి ఈ స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడానికి కారణం ఏంటంటే.. ఈ పరిసర ప్రాంతాల్లో పులి సంచరించడం. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని మెట్ ఇంధాని అటవీ ప్రాంతానికి మహారాష్ట్ర సరిహద్దు నుంచి పులులు రాకపోకలు సాగిస్తున్నాయి. 2020 నుంచి ఇలా పత్తి పంట చేతికొచ్చే సమయానికి.. అటవీ ప్రాంతానికి దగ్గర ఉన్న గ్రామాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది.పులి.. పశువుల మీదనే కాక.. పొలాల్లో పని చేసే కూలీల మీద కూడా దాడి చేసి చంపేస్తుంది ఈ ఏడాది ఆగస్టు 18న సిర్పూర్ (టి) రేంజి పరిధిలోకి ప్రవేశించిన పులి ఒకటి.. ఆవు మీద దాడి చేసింది. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో పులి తన ఉనికిని చాటుకుంటూనే ఉంది. ఒక వారం రోజుల నుంచి ఇది మండలంలోని గెర్రెగూడ, రాస్పెల్లి, సార్సాల పరిసరాల్లో సంచరించిన ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి.మూడు నెలల క్రితం ఈ ప్రాంతానికి వచ్చిన పులి.. వారం రోజుల నుంచి పెంచికల్పేట్, సిర్పూర్(టి), కాగజ్నగర్ అటవీ ప్రాంతంలోని పాతసార్సాల, గెర్రెగూడ, రాస్పెల్లి గ్రామ పరిసరాల్లో సంచరిస్తోంది. పత్తి పంట చేతికి వచ్చిన వేళ.. ఇలా పులి సంచరించడం.. రైతులను భయపెడుతోంది. గతంలో దాడి




చేసిన ఘటనలు గుర్తు చేసుకుంటున్న రైతులు, కూలీలు పొలం పనులకు వెళ్లడానికే భయపడుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాల్లో రేయింబవళ్లు గస్తీ కాస్తున్నారు. అటవీశాఖ అధికారులు.. రైతులు, కూలీలకు పలు సూచనలు చేస్తున్నారు. జనాలు ఎవరూ ఒంటరిగా పొలాలకు వెళ్లరాదని సూచిస్తున్నారు. పొలం పనులకు, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు ఉదయం 10 గంటల తర్వాతే వెళ్లి, సాయంత్రం 5 గంటలలోపే ఇండ్లకు చేరుకోవాలని సూచిస్తున్నారు. అలానే ఎర్రని దుస్తులు ధరించడం వల్ల పులితో ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది కనక.. అలంటి రంగు దుస్తులకు దూరంగా ఉండమని చెబుతున్నారు. అలానే పులి కనిపిస్తే.. వెనక్కి తిరిగి పరిగెత్తకూడదని.. పులికి మన వీపు కనిపిస్తే.. వెంబడించే ప్రమాదం ఉంది కనుక.. అలా చేయవద్దని.. పులి కనిపిస్తే పెద్దగా అరవాలని సూచించారు. ప్రమాదం ఉందని, పెద్దగా అరుపులు చేయాలని సూచిస్తున్నారు. వారం రోజులుగా తమ ప్రాంతంలో పులి సంచరిస్తోందని.. పత్తి తీసే సమయంలో ఇలా పులి సంచారం వల్ల కూలీలు పనులకు రావడానికి భయపడుతున్నారని రాస్పెల్లికి చెందిన రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం అటవీ సిబ్బంది గ్రామాల పరిసరాల్లోనే గస్తీ కాస్తున్నట్టు తెలిపారు. ఒంటరిగా ఎవరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని అన్నారు.సుమారు 5 సంవత్సరాల క్రితం అనగా.. 2020 నవంబరు 11న చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మీద పులి దాడి చేసి హతమార్చింది. అలానే గత సంవత్సరం అనగా 2024 నవంబర్ 29న గన్నారం గ్రామానికి లక్ష్మి అనే మహిళ చేలో పత్తి తీస్తుండగా.. పులి ఆమె మీద దాడి చేసింది.

# యోగి మార్క్ ప్రచారంలో కమలం

**హైదరాబాద్ :** తెలంగాణలో యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారంలో దూకుడు పెంచింది. అందులో భాగంగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారాన్ని తెలంగాణలోనూ చేపట్టి ప్రజలకు చేరువవ్వాలని ప్లాన్ చేసి.. దాన్ని ఇంప్లిమెంట్ చేసింది. ఈ ప్రచారంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లంతా పాల్గొన్నారు. పోలింగ్ బూత్ డివిజన్లను 78 శక్తి కేంద్రాలుగా విభజించుకుంది బీజేపీ. ఒక్కో శక్తి కేంద్రంలో 6 నుంచి 8 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. ఏ పోలింగ్ బూత్ లో ఎవరు ప్రచారంలో పాల్గొనాలనే అంశంపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం జాబితా సిద్ధం చేయగా.. దాని ప్రకారం క్యాంపెయిన్ చేశారు. తెలంగాణలో కార్పెట్ బాంబింగ్ :. గతంలో ఎన్నడూ లేనివిధంగా జూబ్లీహిల్స్ బైపోల్ లో కమల దళం కొత్త తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాజకీయాల్లో మొదటిసారిగా కార్పెట్ బాంబింగ్ కార్యక్రమం నిర్వహించింది. కుండపోత వర్షానికి క్లౌడ్ బరెస్ట్ అన్నట్లు రాజకీయాల్లో ఒక్కసారిగా అలాంటి ప్రభావంతమైన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడాన్ని కార్పెట్ బాంబింగ్ అంటారట. ఇది ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రాచుర్యంలో ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొదటిసారి అని బీజేపీ నేతలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్టార్ క్యాంపెయినర్స్ 40 మందితో పాటు రాష్ట్ర నేతలందరూ ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ప్రచారంలో వెనకబడ్డారు అనే ఆరోపణలను పటాపంచలు చేసినట్టైందంటున్నారు కమలం పార్టీ నేతలు. సరే అది అలా ఉంచితే? జూబ్లీహిల్స్ బైపోల్‌లో కమలం పార్టీ గెలుపు బాధ్యతను కిషన్‌రెడ్డి ఒక్కడే తన భుజాలపై మోస్తున్నాడా? అంటే ఔననే సమాధానం వస్తోంది. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్:.



ఎన్నికల ప్రచారంలో ముఖ్య నేతలు ఎక్కువ సంఖ్యలోనే పాల్గొంటున్నా.. ఇదంతా ప్రణాళికాబద్ధంగా జరుగుతుందా లేదా అన్న సందేహాలు పార్టీ నాయకుల్లో వ్యక్తమౌతున్నాయట. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండడంతో ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే భారమంతా ఆయనపైనే పడుతోంది. పార్టీ గెలిచినా ఓడినా బాధ్యత అంతా కిషన్‌రెడ్డిదే అనే ప్రచారం పార్టీలో సాగుతోందట. దీంతో కిషన్‌రెడ్డి ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం కిషన్‌రెడ్డి మార్గదర్శనంలోనే ఎన్నికల ప్రచారం జరుగుతోంది. కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి ఈ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో పాటు పలు కార్యక్రమాలను ఇక్కడి నుంచే ప్రారంభించారు. డివిజన్లవారీగా ఇన్‌చార్జిలను నియమించి ప్రచారం చేపడుతున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డికి 25 వేలకు పైగా ఓట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో కూడా ఆయనకే పార్టీ టికెట్ ఇవ్వటంతో ఈసారి కచ్చితంగా మెరుగైన ప్రదర్శన చూపడంతోపాటు గెలుపు వాకిట నిలిచే అవకాశాలు కొట్టిపారేయలేమని కమలం నేతలు అంటున్నారు. గెలిచినా.. ఓడినా బాధ్యత ఆయనదే:. ఇక జూబ్లీహిల్స్ బైపోల్ అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు అన్నీ కిషన్ రెడ్డి భుజాలపై ఉన్నాయి. ఇదే అంశంపై ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కామెంట్ కూడా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకెలాంటి బాధ్యత లేదని, పూర్తి బాధ్యత కిషన్ రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. అయితే జూబ్లీహిల్స్ టికెట్ విషయంపై కిషన్ రెడ్డి, రాంచందర్ రావుల మధ్య వార్ నడిచిందనే ప్రచారం జరిగింది. కిషన్ రెడ్డి ఫైనల్ చేసిన అభ్యర్థిని రాంచందర్ రావు తిరస్కరించడంతో ఆ పంచాయితీ కాస్త హైకమాండ్ కు చేరినట్లుగా కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అభ్యర్థి అంశంలో ఎన్ని ప్రచారాలు జరిగినప్పటికి ఫైనల్ గా కిషన్ రెడ్డి పంతమే నెగ్గిందనే టాక్ నడిచింది. ఏమైనా కిషన్ రెడ్డికి ఈ బైపోల్ ప్రతిష్టాత్మకంగానే మారనుంది. అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు పార్టీ అన్ని బాధ్యతలు కిషన్ రెడ్డిపైనే మోపడం వెనక ఏం జరిగిందనే టాక్ నడుస్తోంది. సెమీ ఫైనల్ అంటూ బీజేపీ నేతల ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చే శాసన సభ ఎన్నికలకు సెమీ ఫైనల్ అంటూ నేతలు బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రావాలంటే జూబ్లీహిల్స్ విజయంతో నాంధి పలకాలని పార్టీ నాయకత్వం చెబుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేలు లేరు, కార్పొరేటర్లు అంతంతే. బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఉన్నా ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలో లేదు. దీంతో వచ్చే ఏడాది జీహెచ్ఎంసీలో బీజేపీ జెండా ఎగురవేయాలని క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారట. జీహెచ్ఎంసీలో, రాష్ట్రంలో బీజేపీ కుర్చీ దక్కించుకోవాలంటే జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని నేతలు భావిస్తున్నారట.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. వరదలో చిక్కుకుపోయిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, రిజర్వాయర్ల వద్ద నీటి స్థాయిపై పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. నీటితో నిండిన రోడ్లు, కాజ్‌వేలపై రాకపోకల నిషేధం విధించాలని చెప్పారు. వర్షం కారణంగా పేరుకుపోయిన పారిశుధ్య పనులు, దోమల నివారణకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, విషజ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు త్వరితగతిన తీసుకోవాలన్నారు. వైద్యశాఖ మందులు సిద్ధంగా ఉంచి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని.. ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు.

## 'మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది'

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు మైనార్టీకి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తోపాటు ఏఐసీసీ నేతలకు చెప్పానని మహేష్ కమార్ గౌడ్ స్పష్టం చేశారు. తమది సెక్యూలర్ పార్టీ అని, మైనార్టీని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు. అజారుద్దీన్ తనను కలిసి వెళ్లారన్నారు. సీఎం రేవంత్‌ను కూడా అజార్ కలుస్తారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం(అక్టోబర్ 31వ తేదీ) తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుంది. ప్రస్తుతం మూడు మంత్రి పదవులు ఖాళీ ఉండగా.. ఎల్లుండి(అక్టోబర్ 31, శుక్రవారం) కేబినెట్‌లోకి అజారుద్దీన్ చేరనున్నారు. రాజభవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేసే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితం రేవంత్‌రెడ్డి. ?ముగ్గురిని మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల ప్రభుత్వం.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రతిపాదన పంపింది. నిన్న(అక్టోబర్ 28, మంగళవారం) సాయంత్రం సీఎం రేవంత్‌ను అజారుద్దీన్ కలిశారు. అజారుద్దీన్ రాకతో కేబినెట్‌లో ఇంకా రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. మాజీ క్రికెటర్, టీమిండియా మాజీ కెప్టెన్ అయిన ముహమ్మద్ అజహరుద్దీన్.. 2009 ఫిబ్రవరి 19వ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మురాదాబాద్ (ఉత్తరప్రదేశ్) లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత 2014లో టోంక్ (రాజస్థాన్) నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తెలంగాణకు తిరిగొచ్చిన ఆయన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందించారు. 2023లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు.

## తెలంగాణలో కుండపోత వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది.

### 8 జిల్లాలకు రెడ్ అలర్ట్

హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.

### ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

## హైదరాబాద్‌లో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌కు స్వాగతించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు. 1940లలో మెక్‌డొనాల్డ్స్ ప్రారంభమైనప్పుడు, అది కేవలం ఆహారం గురించి మాత్రమే కాదు.. పరిమాణం, సామర్థ్యం, అనుసంధానమైన ప్రపంచం అనే భావనకు ప్రతీకగా నిలిచిందన్నారు. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్ ఈ నూతన కేంద్రం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మిస్తున్న కొత్త పరిణామంలో కీలక అధ్యాయం అని అభివర్ణించారు. గత రెండు దశాబ్దాల్లో హైదరాబాద్ ఇటువంటి అనేక సెంటర్లకు రాజధానిగా మారిందని, వందలాది గ్లోబల్ కేపబిలిటీ హబ్‌లు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని వివరించారు.

## ఎల్‌ఎల్‌బీ, బీటెక్ పరీక్షలు వాయిదా.. జూనియర్ కాలేజీలకు రేపు సెలవు

భారీ వర్షాల కారణంగా అక్టోబర్ 30న (గురువారం) జరగాల్సిన ఎల్‌ఎల్‌బీ (మూడు సంవత్సరాల) నాలుగో సెమిస్టర్, ఎల్‌ఎల్‌బీ (ఐదేళ్ల) ఎనిమిదో సెమిస్టర్, బీటెక్ మొదటి సంవత్సరం (మొదటి సెమిస్టర్) పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని, మిగిలిన అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆయన స్పష్టం చేశారు.

### జూనియర్ కాలేజీలకు సెలవు

భారీ వర్షాల కారణంగా హనుమకొండ జిల్లాలోని అన్ని జూనియర్ కాలేజీలకు 30న(గురువారం) సెలవు ప్రకటిస్తున్న జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జి.గోపాల్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్లకు సెలవు ప్రకటించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని కాలేజీల ప్రిన్సిపాళు ,, విద్యార్థులు, అధ్యాపకులకు వెంటనే సమాచారం అందించాలని, కాలేజీ ప్రాంగణం భద్రతను నిర్ధారించాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితినిబట్టి మరిన్ని నవీకరణలు చేయనున్నట్లు తెలిపారు.

### అథ్లెట్స్ మీట్ వాయిదా

కాకతీయ యూనివర్సిటీలో 30, 31 తేదీలలో యూనివర్సిటీ గ్రౌండ్స్??లో జరగాల్సిన అంతర్ కాలేజీల అథ్లెటిక్స్??? మీట్ మహిళలు, పురుషుల పోటీలను భారీ వర్షాల కారణంగా తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కేయూ స్పోర్ట్స్?? బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య తెలిపారు. ఈ పోటీలను వర్షాలు తగ్గాక నవంబర్ నెలలో జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

## సంపాదకీయం

# సమస్యలు పట్టని బిహార్ ఎన్నికలు!

బిహార్ రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికలు నవంబర్ మొదటి వారంలో జరగనున్నాయి. రెండు దశల్లో పోలింగ్ ఉంటుంది. మొదటి దశ నవంబర్ 5న. రెండో దశ నవంబర్ 13న. ఇది రాష్ట్ర అసెంబ్లీకి సంబంధించినది. ఎన్నికల కమిషన్ దీన్ని ప్రకటించింది. ఈ ఎన్నికల్లో హింస పెద్ద ఎత్తున చెలరేగే అవకాశం ఉంటుందని అక్కడ ప్రజలు భయపడుతున్నారు. బిహార్ ఎన్నికలకు భారీ భద్రత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల కమిషన్ 4.5 లక్షల మంది పోలింగ్ సిబ్బందిని నియమించింది. 2.5 లక్షల మంది పోలీసులు ఉన్నారు. 470 మంది కేంద్ర పరిశీలకులు పని చేస్తారు. ప్రతి నియోజకవర్గంలో ఇతర రాష్ట్రాల నుంచి ఐఏఎస్ అధికారులు ఉంటారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ వంటి బలగాల నుంచి లక్ష మంది మోహరించారు. 1200 కంపెనీల సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ వస్తుంది. గయా జిల్లాలో 21 కంపెనీలు ఇప్పటికే ఉన్నాయి. ఇది ఇంతకు ముందు ఎన్నడూ లేని భద్రత. బిహార్ ఎన్నికలు ఇతర రాష్ట్రాలకు భిన్నంగా ఉంటాయి. హింస, నేరాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉంటాయి. నేపాల్ సరిహద్దులోని ఏడు జిల్లాల్లో 21 సీట్లు ప్రభావితమవుతాయి. ఇది ఎన్నికల్లో ఒక సవాలు. బిహార్ రాష్ట్రం నేరాలకు నిలయం. రాష్ట్ర క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం ప్రతి నెలా 229 హత్యలు జరుగుతున్నాయి. రోజూ హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు ఉంటాయి. 2023 ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం మర్డర్ రేట్ 2.0 పెర్ 100,000. కిడ్నాపింగ్ రేట్ 8.2. రేప్ రేట్ 4.4. మహిళలపై నేరాలు 16.3 శాతం పెరిగాయి 2018-2022 మధ్య. ప్రతి రోజు 953 నేరాలు జరుగుతున్నాయి. అందులో 8 హత్యలు, 33 కిడ్నాప్‌లు, 55 మహిళలపై నేరాలు. నితీశ్ కుమార్ 20 ఏళ్లుగా ముఖ్యమంత్రి. అయినా ఆ రాష్ట్ర నేర చరిత్రలో మార్పు లేదు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఇదే విషయాన్ని ఒప్పుకుంటున్నారు. అక్కడ న్యాయ వ్యవస్థ కూడా నేరాలను అరికట్టలేకపోతోంది. ఈ రాష్టంలో శాంతి భద్రతల పరిరక్షణ పెద్ద గుదిబండ సమస్యగా ఉంది. బిహార్ ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రం. పేదరికం 33.76 శాతంగా ఉంది. ఇది దేశంలో అత్యధికం. నీతి ఆయోగ్ మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం బిహార్ లాస్ట్ ర్యాంక్‌లో ఉంది. తలసరి ఆదాయం దేశ సగటు కంటే తక్కువ. స్థూల దేశీయోత్పత్తి కూడా తక్కువ. అన్‌ఎంప్లాయ్‌మెంట్ రేట్ 3.9 శాతం . దేశ సగటు 3.2 శాతం కంటే ఎక్కువ. మహిళల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ చాలా తక్కువ. 60 శాతం జనాభా 30 ఏళ్ల లోపు వారే. వారికి ఉద్యోగాలు లేవు. దీంతో శాంతిభద్రతల సమస్యలు పెరుగుతున్నాయి. లక్షలాదిమంది యువత చిన్నాచితక పనుల కోసం ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. 74.5 లక్షల మంది బిహారీలు బయట రాష్ట్రాల్లో పని చేస్తుకొని దుర్భరంగా బ్రతుకుతున్నారు. బిహార్ అభివృద్ధి లేకుండా మిగిలిపోయింది. 20 ఏళ్ల క్రితం లాలూ ప్రసాద్ పాలనలో ఆటవిక రాజ్యం అని బీజేపీ విమర్శించింది. 2005 నుంచి జనతాదళ్ (యు) అధికారంలో ఉంది. 15 ఏళ్లు బీజేపీ భాగస్వామి. అయినా బీహార్ రాష్ట్రం నిరుపేదగానే మిగిలిపోయింది. సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, పాలనలో ఇలా అన్ని విధాలా బిహార్ అధమ స్థానంలో ఉంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 35 వేల రైల్వే ఉద్యోగాలకు కోసం కోటి మంది అప్లై చేశారు. ఎంపికలో అక్రమాలు జరిగాయని విద్యార్థులు ఆందోళన చేశారు. రైళ్లకు నిప్పు పెట్టారు. కాల్పులు జరిగాయి. ఎన్నికల ముందు పార్టీలు ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇస్తాయి. కానీ అవి నినాదాలుగా మిగులుతాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం బిహార్ లో అత్యధిక పేదరికం, నిరుద్యోగం సమస్యలు ఉన్నాయి. కుల సర్వేలో 94 లక్షల మంది రోజుకు 200 రూపాయల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. 10 వ ,తరగతి పూర్తి చేసుకున్న వారు కేవలం 10 శాతం మాత్రమే. బిహార్ రాజకీయాలు ఎంత సేపు దారిద్ర్యం, వలసలు, పాలనా వైఫల్యాలు, హింస, కులతత్వం, అవినీతి చుట్టూ తిరుగుతుంటాయి. ప్రజలను ఉచితాలతో మభ్యపెట్టడం అక్కడ సర్వ సాధారణం అయిపోయింది. ఇక్కడ విద్యా వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని సపోర్ట్ చేస్తోంది. మోదీ ప్రభుత్వం లక్షల కోట్ల ప్రాజెక్టులు పేపర్ పై ప్రకటినలను గుప్పిస్తుంది. కానీ ఆచరణలో అమలైన దాఖలా లేదు. ఉపాధి కల్పన లేదు. బిహార్ రూపురేఖలు గత 15 ఏళ్ళ పాలనలో మారలేదు. దీనికి నితీష్ కుమార్, మోదీ ద్వయమే బాధ్యత వహించాలి. రాజకీయ నిర్లక్ష్యంమే కారణం. బీజేపీ వారు డబుల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధి తెస్తుందని చెబుతారు. లక్షా 26 వేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించారు. ఎన్‌డీఏకు మోదీనే నాయకుడు. బిహార్ ఎన్నికల్లో మోదీ నే కీలకం. బీజేపీ గెలిస్తే మోదీ బలం పెరుగుతుంది. ఓడితే ఇతర శక్తులు బలపడతాయి. బిహార్ రాజకీయాలు కులం చుట్టూ తిరుగుతాయి. కుల లెక్కలు, మత విద్వేషాలు, తాయిలాలు ప్రభావితం చేస్తాయి. వీటిని అధిగమించాలి. అప్పుడే బిహార్ భవిష్యత్ ఉజ్వలం. లేకపోతే ప్రజలు ఎదురుతిరుగుతారు. బిహార్ భారత దేశంలో భాగమే కానీ , పరిస్థితి మాత్రం భిన్నం. 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోంది. జపాన్‌ను అధిగమించింది. కానీ బిహార్ ను చూస్తే విషాదం కలుగుతుంది. రాజకీయ పార్టీలు,వాటి నేతలు తమ బుద్ధులు మార్చుకోవాలి. ప్రజల సమస్యలు పరిష్కరించాలి. ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, భద్రత మెరుగుపరచాలి. అప్పుడే బిహార్ మారుతుంది. ఈ ఎన్నికలు ఒక అవకాశం. ప్రజలు సరైన నాయకులను ఎన్నుకోవాలి.

# ఉద్యోగ కల్పనకు చిన్న పరిశ్రమలే దిక్కు!



ప్రపంచవ్యాప్తంగా మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్‌లే ఆర్థిక అభివృద్ధి పరంగా మొత్తం పారిశ్రామిక రంగానికి ఇంజన్‌లాగా పనిచేస్తున్నాయని ఆర్థికవేత్తలు గుర్తించారు. 145 కోట్ల మంది జనాభా గల మన దేశంలో పేదరికం పోవాలన్నా, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా, ఆదాయ అసమానత్వం తగ్గాలన్నా.. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఎంఎస్‌ఎంఇ ల అభివృద్ధితోనే సాధ్యం. మన దేశంలో ఎప్పటి నుంచో అంటే 1905 స్వదేశీ ఉద్యమం ద్వారా చేపట్టిన కుటీర పరిశ్రమల స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి పరచుకునేందుకు ఆనాడు స్వాతంత్ర్య సంగ్రామాన్నే నడిపించడం జరిగింది. ఈఎంఎస్‌ఎంఇ ల ద్వారా నేడు మనదేశంలో 97% ఉద్యోగ కల్పన జరుగుతున్నది. భారీ పరిశ్రమల ద్వారా కేవలం 3 శాతం మాత్రమే ఉద్యోగిత ప్రజలకు లభిస్తున్నది. కుటీర పరిశ్రమల రంగంలో ప్రస్తుతం దేశంలో 6.3 కోట్ల సంస్థలు ఎనిమిది వేల రకాల ఉత్పత్తులను చేస్తూ మన స్థూల జాతీయ ఉత్పత్తికి 30 శాతం కల్పిస్తున్నాయి. దేశ పారిశ్రామిక ఉత్పత్తిలో ఇది 33 శాతంగా ఉంది. ఈ పరిశ్రమలన్నీ అసంఘటిత రంగంలో ఉన్నాయి. వీటిని సంఘటిత పరచి ఆర్థిక పరమైన సాంకేతిక పరమైన తదితర సబ్సిడీలు కల్పిస్తే చిన్న తరహా పరిశ్రమలు ఉపాధి కల్పనలో ఆదాయాలు పెంపొందించడంలో దేశంలో ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. అభివృద్ధి అంటే అందరి వృద్ధి.. అంతేగాని కొందరి వృద్ధి మాత్రం కాదని గాంధీజీ అన్నారు. దేశ ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు.. ప్రజలకు కనీస అవసరాలు అయినా తిండి, బట్ట, విద్య, వైద్యం ఏ మేరకు పొందగలుగుతున్నారు అనేది ముఖ్యం అన్నారు. ప్రభుత్వాలు ప్రజల సేవకులుగా పనిచేయాలి కానీ.. పెత్తందారులుగా ప్రజలపై జులుం చేయించకూడదు అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చే విధంగా పాలన చేసేదే రాజ్యం. గాంధీజీ ప్రకారం పెట్టుబడిదారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలన విధానాలు చట్టాల ద్వారా అందరికీ క్షేమం అనిపించేదే రాజ్యం. 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత వారితో లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ, విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారులు చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా.. వారి స్వలాపేక్ష విధానాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో? పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా, పెట్టుబడిదారుల కోసమా? అన్న ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి. పెద్ద పరిశ్రమల్లో కోటి రూపాయల పెట్టు బడికి ఒకరికి ఉద్యోగం వచ్చేదే కష్టం. అదే కోటి రూపాయలను చిన్న తరహా కుటీర పరిశ్రమలో పెడితే పదిమందికి పైగానే ఉద్యోగాలు కల్పించవచ్చు. దేశం అభివృద్ధి చెందాలంటే పెద్ద ప్రాజెక్టులు మాత్రమే కాదు చిన్న పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాలి. కానీ ప్రభుత్వాలు దృష్టి అంతా పెద్ద పరిశ్రమల వైపే పోతుంది. నేటి ఆర్థిక విధానాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో జరిగి ఉత్పత్తులు గణనీయంగా పెరిగినప్పటికీ మానవ శ్రేయస్సు పెంపొందించలేకపోవడం శోచనీయం. పెద్ద పరిశ్రమలకు అంతర్జాతీయ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకదానికి ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, భూములు, టారిఫ్‌లు, రాయితీలు లభిస్తున్నాయి. అదే సమయంలో కోట్లాది ఉద్యోగాలు కల్పించే ఎంఎస్‌ఎంఈలు (చిన్న, మధ్య తరహా కుటీర పరిశ్రమలు) ప్రోత్సాహ లు లేక మూతపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద ప్రాజెక్టులకు ప్రభుత్వం అంది స్తున్న అనేక ప్రోత్సాహకాలు ఈ చిన్న పరిశ్రమలకు కూడా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వాలు కేటాయించే భూముల్లో 80 శాతానికి పైగా భూములు మెగా ప్రాజెక్టులకు భారీ పరిశ్రమలకు దక్కుతున్నాయి. చిన్న పరిశ్రమలు భూమి కోసం సంవత్సరాలు తరబడి ప్రభుత్వ ఆఫీసులో చుట్టూ తిరగాల్సి వస్తోంది. అలాగే పెద్ద పరిశ్రమల వారికి విద్యుత్ ఛార్జీలలో రాయితీలు, సర్దుబాట్లు, సత్వర కనెక్షను, అభివృద్ధి చార్జీల మినహాయింపు తదితర ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి. ఉత్పత్తి పద్ధతులు, ఎంపిక, ఉద్యోగ కల్పన ఆవశ్యకతను పాలకులు గుర్తించకపోతే పారిశ్రామిక పాలనాపరమైన విధానాలు ఇలాగే ఉంటాయి. ప్రతి సంవత్సరం వందల ఎంఎస్‌ఎంఈ యూనిట్లు మూతబడుతున్నాయి. దీనికి కారణాలు మార్కెట్‌తో పోటీ చెల్లింపులు ఆలస్యం, ఫైనాన్స్ లోపం బ్యాంకుల కఠిన విధానాలు, పెరిగిన విద్యుత్ ఛార్జీలు. పెద్ద కార్పొరేట్లకు ఓటీఎస్ అప్పు మాఫీలు లభిస్తే ఎంఎస్‌ఎంఈలకు అలాంటి అవకాశాలు లేవు. ప్రతి బడ్జెట్‌కు ముందు ప్రభుత్వం, చాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్థిక నిపుణులతో చర్చలు చేస్తుంది. కానీ ఎంఎస్‌ఎంఈ యాజమాన్యాలు, రోజువారీ పోరాటం చేస్తున్న పరిశ్రమలు గ్రామీణ పారిశ్రామిక వేత్తలకు ఆ అవకాశం లేదు. ఎంఎస్‌ఎంఈలే భారత ఆర్థిక స్వరూపానికి పునాది అని గాంధీజీ ఆనాటి అభిప్రాయం. ఈ రోజుకి కూడా ఈ చిన్న తరహా కుటీర పరిశ్రమలు రిజిస్టర్ కాబడినవి మనదేశంలో 5.93 కోట్ల యూనిట్లు ఉన్నాయి. వీటిలో 25 కోట్ల మంది పనిచేస్తున్నారు. ఇవి చేసే ఉత్పత్తులలో, మన విదేశీ వాణిజ్యంలో 45.73 శాతంగా ఉన్నది. అయితే నేడు కష్టాల్లో ఉన్న ఎంఎస్‌ఎంఈ యాజమాన్యాల ఇబ్బందులు ప్రభుత్వం వినాలి. వాస్తవ పరిస్థితుల ఆధా రంగా ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి పాల సీలు రూపొందించాలి. అప్పుడే మన ప్రధాని కోరుకున్నట్లుగా నిజమైన ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా పథకాలు విజయవంతం అవుతాయి.

# భారతదేశ అణు శక్తి పితామహుడు

హెూమీ జహంగీర్ భాభా భారతదేశ అణు శక్తి రంగానికి పునాది వేసిన గొప్ప శాస్త్రవేత్త. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, అణుశక్తిని శాంతియుత విధానాల్లో వాడేలా మార్గదర్శకత్వం చేసిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందాడు. ఆయన భారత దేశపు అణు శక్తి పితామహుడు అని సత్కరించ బడ్డాడు. హెూమీ భాభా 1909 అక్టోబరు 30 న బొంబాయి లోని (ముంబై) సంపన్న పార్సీ కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటి నుంచే ఆయనకు చదువు, శాస్త్రాల మీద ఆసక్తి ఉండేది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఆయన చదువులో ప్రతిభ చూపాడు. హెూమీ భాభా తన ఉన్నత విద్య కోసం ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాల యానికి వెళ్లాడు. అక్కడ రాధర్‌ఫోర్డ్ లేబొరేటరీలో శాస్త్రవేత్తలతో కలిసి కేంద్రక భౌతిక శాస్త్రం రంగంలో తన పరిశోధనలను ప్రారంభిం చాడు. కేంబ్రిడ్జ్‌లో ఉన్నత స్థాయి విద్యను పొందిన తరువాత, ఆయన పరిశోధనల్లో అంతర్జాతీయ గుర్తింపు పొందాడు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో, భాభా అమెరికాలోని మాంహట్టన్ ప్రాజెక్ట్‌లో కూడా పాల్గొన్నాడు. ఈ ప్రాజెక్ట్ ప్రపంచపు మొట్టమొదటి అణుబాంబు అభివృద్ధికి సంబంధించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆయనకు అణు శక్తి రంగంలో ఉన్న విస్తృత అవకాశాలపై అవగాహన పెరిగింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత భాభా భారత దేశానికి తిరిగి వచ్చాడు. దేశానికి సేవ చేయాలనే తపనతో, భారత దేశంలో శాస్త్రీయ పరిశోధనలు అభివృద్ధి చెందాలన్న ఆశయంతో ముందుకు సాగాడు. దేశంలో సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేయడం కోసం భాభా తాటా ట్రస్ట్ సహకారంతో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ను 1945లో స్థాపించాడు. ు×ఖీ= భారతదేశంలో ప్రాథమిక శాస్త్ర, భౌతిక శాస్త్ర, అంతరిక్ష పరిశోధనలు మొదలైన రంగాల్లో ముఖ్య భూమికను పోషించింది. 1948లో భారత దేశం అణు శక్తి రంగంలో ముందుండాలని భావించి అణుశక్తి కమిషన్ను స్థాపించాడు. ఈ కమిషన్ ద్వారా అణుశక్తి పరిశోధనలకు బలమైన పునాది వేసి, శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తి వినియోగం ఎలా ఉండాలో ప్రణాళికలు రూపొందించాడు. ఆయన అణుశక్తిని విద్యుత్ ఉత్పత్తి, వైద్యం, వ్యవ సాయం వంటి రంగాల్లో వినియోగించడానికి మార్గదర్శకత్వం అందించాడు. 1954లో, ముంబై సమీపంలోని ట్రాంబేలో భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌ను స్థాపించాడు. ఈ సంస్థ అణుశక్తి పరిశోధనలకు కేంద్రంగా మారింది. దీూ=జ ద్వారా స్వదేశీ అణు శక్తి పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి ఆయా విధానాలను అనుసరించి, అణు శక్తిని విద్యుత్ ఉత్పత్తిలో వినియోగించే విధంగా ప్రణాళికలు రూపొందించాడు. భాభా అణుశక్తి రంగంలో స్వయం సమృద్ధిని కోరుకున్నాడు. ఆయన ప్రణాళికలు భారతదేశం అణుబాంబును అభివృద్ధి చేయడానికి బాటలు వేశాయి. భారత దేశానికి అత్యవసర సమయంలో సైనిక శక్తిని ప్రదర్శించడానికి అణు శక్తి అవసరమని, అలాగే దీన్ని శాంతియుత కార్యక్రమాల్లో కూడా ఉపయోగించవచ్చని ఆయన భావించాడు. భారత దేశానికి అణు శక్తి రంగంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించింది. ఇది భారత శాస్త్రజ్ఞులకు ఆయన అందించిన ప్రేరణకు గుర్తింపు లాంటిది. భారతదేశపు అణు శక్తి కార్యక్రమానికి చేసిన కృషిని గుర్తిస్తూ, ఆయనను భారతదేశపు అణు శక్తి పితామహుడు అని సత్కరించారు. ఆయన నిరంతరం శాస్త్రీయ అభివృద్ధి కోసం ప్రయత్నించి, దేశానికి శక్తి స్వావలంబనను అందించే ప్రయత్నం చేశారు. భాభా స్థాపించిన ు×ఖీ=, దీూ=జ సంస్థలు ఇప్పటికీ భారతదేశంలో శాస్త్రీయ పరిశోధనలకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. ఆయన అభిప్రాయాలే దేశానికి శక్తి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థితిని తెచ్చాయి. భారతదేశం అణు శక్తి రంగంలో ప్రగతిని సాధించడానికి ఆయన చూపిన మార్గం నేటి వరకు మార్గదర్శకంగా నిలిచింది. హెూమీ జహంగీర్ భాభా భారతదేశంలో అణు శక్తి రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాడు. ఆయన దృష్టి, పట్టుదల, మరియు శాస్త్రీయ దార్శనికత భారతదేశాన్ని అణు శక్తి రంగంలో ప్రపంచ పటంలో నిలిపింది. భారతదేశ అణు శక్తి పితామహుడు హెూమీ జహంగీర్ బాబా.

# వ్యర్థ జలాల పునర్వినియోగమే భవిష్యత్తు

మన దేశంలో నీటి సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, భారతదేశంలోని 21 ప్రధాన నగరాల్లో 2020 నాటికే భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.ఇది సుమారు 100 మిలియన్ల ప్రజల జీవితాలపై ప్రభావం చూపింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, భారతదేశంలోని పట్టణ ప్రాంతాలు ప్రతిరోజూ సుమారు 72,368 మిలియన్ లీటర్ల మురుగు నీటిని ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే, దీనిలో కేవలం 31% నీటిని శుద్ధి చేసే సామర్థ్యం మాత్రమే మనకు ఉంది. ఇది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు, మన భవిష్యత్తు మనుగడకు సంబంధించిన అంశం. ఈ నేపథ్యంలో సాంకేతికతతో అద్భుతాలు సృష్టిస్తూ వ్యర్థ జలాల నిర్వహణలో అనేక దేశాలు విప్లవాత్మకమైన మార్పులు సాధించి, మనకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నీటి వనరులు చాలా తక్కువగా ఉన్న ఇజ్రాయెల్, వ్యర్థ జలాల పునర్వినియోగంలో ప్రపంచానికే గురువుగా నిలుస్తోంది. ఆ దేశం తన వ్యర్థ జలాల్లో దాదాపు 90% శుద్ధి చేసి, వ్యవసాయానికి ఉపయోగిస్తోంది. సాంకేతికత వారు మెంబ్రేన్ బయోరియాక్టర్, రివర్స్ ఆస్మోసిస్ వంటి అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగిస్తారు. ఈ ప్రక్రియలో, నీటిలోని మలినాలను, సూక్ష్మజీవులను, రసాయనాలను తొలగించి, వ్యవసాయానికి సురక్షితమైన నీటిని అందిస్తారు. బిందు సేద్యంతో ఈ నీటిని పొదుపుగా



వాడి, ఎడారి లాంటి ప్రాంతాల్లో కూడా పచ్చని పంటలు పండిస్తున్నారు. భూమి కొరత, సహజ నీటి వనరులు లేని సింగపూర్, తన నీటి అవసరాల కోసం మలేషియాపై ఆధారపడేది. కానీ, 'న్యూవాటర్' అనే బ్రాండ్‌తో వారు తమ వ్యర్థ జలాలను అత్యంత ఉన్నత ప్రమాణాలతో శుద్ధి చేసి, తాగడానికి కూడా యోగ్యంగా మార్చుకున్నారు. ఈ ప్రక్రియలో మూడు ప్రధాన దశలు ఉంటాయి మైక్రో ఫిల్ట్రేషన్, రివర్స్ ఆస్మోసిస్, అతి నీలలోహిత కిరణాలతో శుద్ధి చేయడం. ఈ నీటిని పరిశ్రమలకు, శీతలీకరణ వ్యవస్థలకు, పరోక్షంగా తాగునీటి సరఫరాకు కూడా ఉపయోగిస్తున్నారు. ఇది వారి జల భద్రతకు వెన్నెముకగా మారింది. జర్మనీ వ్యర్థ జలాల శుద్ధిలో కఠినమైన ప్రమాణాలను పాటిస్తుంది. అక్కడ కేంద్రీకృత శుద్ధి ప్లాంట్‌లతో పాటు, చిన్న కమ్యూనిటీలు, పరిశ్రమల కోసం వికేంద్రీకృత ప్లాంట్‌లను కూడా ప్రోత్సహిస్తారు. సాంకేతికత వారు సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్స్ వంటి టెక్నాలజీలను వాడి, తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా నీటిని శుద్ధి చేస్తున్నారు. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గి, స్థానికంగానే నీటిని పునర్వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. భూగర్భ జలాలను పెంచడానికి, వర్షపు నీటిని ఒడిసి పట్టడానికి భారతదేశంలో ఈకో బ్లాక్స్ డ్రెయిన్ అనే ఒక అద్భుతమైన, పర్యావరణ అనుకూలమైన సాంకేతికత ప్రాచుర్యం పొందుతోంది. ఈకో బ్లాక్స్ అనగా ఇవి పోరస్ కాంక్రీట్ లేదా పర్వియస్ కాంక్రీట్‌తో తయారు చేయబడిన ప్రత్యేకమైన బ్లాక్‌లు. సాధారణ కాంక్రీటులా కాకుండా, ఈ బ్లాక్‌ల మధ్య చిన్న చిన్న సూక్ష్మ రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాల ద్వారా నీరు సులభంగా భూమిలోకి ఇంకిపోతుంది. ఇది వ్యర్థ జలాల నిర్వహణకు పరోక్షంగా సహాయపడుతుంది. ఇలా నిర్మించిన డ్రెయిన్‌లు లేదా ఫుట్‌పాత్‌లపై పడిన నీరు, ఆ రంధ్రాల ద్వారా నేరుగా భూమిలోకి ఇంకిపోతుంది. ఈ ప్రక్రియలో, మట్టి, ఇసుక పొరలు సహజ ఫిల్టర్‌లుగా పనిచేసి, నీటిలోని కొన్ని మలి నాలను తొలగిస్తాయి. ఇలా శుద్ధి చేసిన వ్యర్థ జలాలను డ్రెయిన్‌ల ద్వారా భూమిలోకి పంపించడం వల్ల, భూగర్భ జలాలు సురక్షితంగా, స్థిరంగా పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వాలు ఈకో బ్లాక్స్ వంటి స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం చాలా అవసరం. ప్రతి నీటి బొట్టును కాపాడుకుంటూ, ప్రతి వ్యర్థపు నీటి చుక్కను పునర్వినియోగించుకుంటూ, మన భవిష్యత్ తరాలకు సురక్షితమైన జల భవిష్యత్తును అందిద్దాం.

# తెలంగాణ తాజా మాజీ సర్పంచుల పనితీరు దేశానికి ఆదర్శం

గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం

తాజా మాజీ సర్పంచులకు ఎన్ఐఆర్డి ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల అధికారుల ప్రశంసలు

రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో వికాస్ ఆడిటోరియంలో హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన పంచాయతీరాజ్ సీనియర్ అధికారులతో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను,వినోదపు పన్ను,వారాంతపు సంత,వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది అధికారులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు.తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు.తాజా మాజీ సర్పంచుల పనితీరును వివిధ రాష్ట్రాల అధికారులు ప్రశంశించినట్లు, తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధి దేశానికి రోల్ మాడల్ అని కితాబునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా, అన్నా దొర్రై,అజిత్ కుమార్, ఆశాలత, ఉపేందర్ రాజేందర్,విద్యులత తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి:** చిన్నంబావి మండలానికి నూతన ఎంపీడీవో గా సుర్ణ ఆదర్శ్ గౌడ్ బాధితులు స్వీకరించారు. గ్రూప్ వన్ లో ప్రతిభలో ఎంపికై ప్రభుత్వ శిక్షణ పూర్తి చేసిన అనంతరం చిన్నంబావి మండలానికి ఎంపీడీవో గా ఎంపికయ్యారు. అధికారికంగా పదవిలో చేరిన ఆదర్శ గౌడ్ ను ఎంపీఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ్ రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంపీడీవో ఆదర్శ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సేవా భావంతో మండల ప్రగతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ రాజు, ఈసీ వెంకటేష్, టిఏ మేకల గోపాల్, సురేష్, రాజేందర్ రెడ్డి, ఈశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్ శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కమన్పూర్ ఎంపిడిఓ గా ప్రియాంక



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ప్రియాంక బాధ్యతలు చేపట్టారు. గ్రూపు-1 నియామకాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన ప్రియాంక విధుల్లో చేరారు. వారికి కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్యకుమార్ యాదవ్ ప్రపంచ రికార్డు

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు హోదా ఉన్న జట్ల తరఫున అత్యంత వేగంగా 150 సిక్సర్లు బాదిన తొలి క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు సాధించాడు. ముంబైకి చెందిన 35 ఏళ్ల సూర్యకుమార్ ఆలస్యంగానే టీమిండియాలో ఎంట్రీ ఇచ్చాడు. ఇంగ్లండ్‌తో స్వదేశంలో టీ20 సిరీస్ సందర్భంగా భారత్ తరఫున 2021లో అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టిన సూర్యకుమార్ యాదవ్.. ఆ తర్వాత వన్డే, టెస్టుల్లోనూ అరంగేట్రం చేశాడు. అయితే, ఈ రెండు ఫార్మాట్లలోనూ సత్తా చాటలేక చతికిల పడ్డ సూర్య.. తనకు కలిసి వచ్చిన టీ20 క్రికెట్‌లో మాత్రం వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్‌గా ఎదిగాడు.

# వర్షాలతో నష్టపోయిన పత్తి, వేరుశనగ రైతులను ఆదుకోవాలి

దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి..

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** భారీ వర్షాలతో అతలాకుతలమైన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెల్దండ మండల కేంద్రంలో నీ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి వేరుశనగ పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అందుకు గాను వెంటనే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి గ్రామాల్లో రైతుల పండించిన పంటలు నష్టపోయిన తీరును గుర్తించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పత్తి వేరుశనగ, పంటలను అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇప్పటికే రైతుబంధు సరిగ్గా లేక పంటలు పండక పోవడంతో నష్టాల పాలైన రైతులకు మునిగే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా భారీ వర్షాలతో పత్తి వేరుశనగ దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని ఆయన అన్నారు.. పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో చాలా చెట్లు విరిగిపడ్డాయని రోడ్లు ,వంతెనలు తెగిపోయాయని వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలని మోక్తాల శేఖర్ డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తో అప్రమత్తంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలో 24 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా, ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో గాని మట్టి ఇండ్లలో గాని ఉండే వారు జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని రెవిన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు పోలీసు అధికారులు ప్రభుత్వ అధికారులు అందరు కూడా అప్రమత్తంగా పరిస్థితులను పర్యవేక్షిస్తూ ఉండాలని, ప్రజలు ఎవరు కూడా చెరువులు వాగులు ప్రవహిస్తున్న ప్రదేశంలోకి వెళ్లకూడదని మరియు కరెంట్ స్థంబాలకు మరియు ముఖ్యంగా ఇనుప స్తంభాలకు దూరంగా ఉండాలని. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు ముఖ్యంగా రైతులు పిడుగులు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి జాగ్రత్తగ ఉండాలని ఆయన సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని బెక్కర గ్రామంలో బైండ్ల నారాయణ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బెక్కర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని సానుభూతి తెలుపుతూ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, పరశురాములు, బాల్ నాగయ్య, శ్రీశైలం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెగిపోయిన చెరువు కట్టకు ఎమ్మెల్యే సహకారంతో మరమ్మత్తులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి ఎర్రకుంట చెరువు కట్ట తెగిపోయి నిరు బయటకు రావడం తో కట్ట కింద వున్న పంటపొలాలు నిటమునిగి పోవడంతో రైతులు నష్ట పోతున్నారు అని స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి రైతులు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఆర్డిఓ ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులకు పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు స్పందించి తెగిపోయిన కట్టను జెసిబి సహాయంతో మరమత్తులు చేయడం జరిగింది. వెంటనే స్పందించి చెరువుకు మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే కి రైతులు సంతోషంతో ఫోన్ లో మాట్లాడి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు

## మారుతి కంపెనీలో లాంచ్ అయిన విక్టోరి స్ కారు ప్రారంభం

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రంలో మారుతి షోరూంలో నూతనంగా వచ్చిన మారుతి విక్టోరిస్ కారును మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. తమ పిలుపుమేరకు నూతన కారుని ప్రారంభించడానికి వచ్చిన దశరథ్ నాయక్ ని శాలువాతో సన్మానించారు. అదేవిధంగా షోరూం నిర్వాహకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శారద పాండు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్, నాయకులు మహేష్ షోరూం స్టాఫ్ మేనేజర్ ఏ విఎన్ రెడ్డి రెడ్డి రఘు శీను రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## 15 సంవత్సరాల తర్వాత నిండి ప్రవహిస్తున్న గోనవోని చెరువు

సందర్శించిన సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడంతో మండల కేంద్రంలోని గోనవోని చెరువు నిండి ప్రవహిస్తుంది. 2009 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిండిన ఈ చెరువు గత కొంతకాలంగా వర్షాలు కురుస్తున్న నిండకుండా ఎండిపోయి దర్శనం ఇచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజాపాలనలో వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో నిండి పొంగి ప్రవహిస్తుంది. సమీప రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సింగల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో మరియు రైతులతో కలిసి చెరువును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రషీద్, కిసాన్ సెల్ నాయకుడు కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ ,రైతులు, చిమ్ముల నందు, షీలా రవి, నాప వెంకటయ్య, మహేష్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మల్లీయా క్రాంతి, తది తరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ నీ బారీ మెజార్టీతో గెలిపించాలి

స్థానిక నాయకులతో ప్రచారం నిర్వహించిన దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ నియోజకవర్గం, ఉప ఎన్నికలలో భాగంగా చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యూసుఫ్ గూడా లోని 230, 231, బూత్ లలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బూత్ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.అని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి పల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సూచిస్తూ రాష్ట్రంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దు.అని అన్నారు.విద్యుత్ స్తంభాలను, కరెంట్ తీగలను, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దు.రోడ్డుపై వెళ్లేటప్పుడు మ్యాన్ హెూల్స్, డ్రైనేజీని గమనించి వెళ్లాలి అన్నారు.ఉధృతంగా ప్రవహించే చెరువులు వాగుల వద్దకు వెళ్ళవద్దు. కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలను తాకకుండా, పాత ఇళ్లల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలి.వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద నిలబడటం, కూర్చోవడం చేయవద్దు.వర్షంలో పిల్లలను ఆడుకునేందుకు పంపించొద్దు అని ఉప్పల వెంకటేష్ అన్నారు.

# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి భవిష్యత్

**పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు**
**విభిన్న రంగాల్లో సింగరేణి పురోగతి భేష్**
**గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు**
**సింగరేణి సీఎండీ బలరామ్,మాజీ సీఎండీ ఎ.పి.వి.ఎన్.శర్మ**



**అగ్నిధార న్యూస్ (రామగుండం):** ప్రతి పనిలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీ వి ఎన్ శర్మ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు,అవినీతికి ఆస్కారం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణలను సంక్షిప్తంగా ప్రస్తావించారు.సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు.రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని,ఇప్పటికే కొన్ని దేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని గుర్తు చేశారు.సింగరేణి ఇతర రాష్ట్రాలకు,విదేశాలకు విస్తరించడం హర్షనీయమన్నారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణినీ తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు. సింగరేణి తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని,రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్,థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని కర్ణాటకలో బంగారం,రాగి అన్వేషణ జరుపుతోందని,బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లుఎల్వీ సూర్యనారాయణ కె.వెంకటేశ్వర్లు,గౌతమ్ పొట్రు తిరుమల రావు,పలువురు అధికారులు శర్మను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న,జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్,అన్ని ఏరియాల జీఎంలు,కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# తుపాన్ తీవ్రతకు పంట నష్టం

**ఉల్లి, మొక్కజొన్న పంట నష్ట తీవ్రతను పరిశీలించిన అధికారులు**
**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్**
**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి**
**మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మురళీధర్**
**మండల ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ**
**వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి సుభాన్ పాషా**



**అగ్నిదారన్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశానుసారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అధిక వర్షాలు, తెగుళ్ల బారిన పడి దెబ్బతిన్న ఉల్లిగడ్డ, మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. రైతులు దెబ్బతిన్న పంటలను చూపిస్తూ ఈ సంవత్సరం మొదటి నుండి వర్షాల కారణంగా ఉల్లిగడ్డ, మొక్కజొన్న పంటలు 60% దెబ్బతినగా ఇప్పుడు వున్న 40% పంటలు కూడా కోతకు వచ్చిన గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఉల్లిగడ్డ పంటలో వేరు వ్యవస్థ భాగంలో కుళ్లిపోయిందని అలాగే మొక్కజొన్న పంటలు కూడా దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది అన్నారు. ఎకరం ఉల్లిపంటకు 75 వేల నుండి లక్షకు పైగా ఖర్చు చేసిన రైతులకు ఏమి మిగలట్లేదంటూ అధికారులకు తెలియజేశారు. ఎంతో కొంత వచ్చిన పంటని మార్కెట్ కు తీసుకెళ్లిన మార్కెట్ ధరలు క్వింటాలు ఉల్లిగడ్డ 300 నుండి 600 వరకు పలుకుతుంది. కాబట్టి మార్కెట్ కు తీసుకెళ్లిన ట్రాన్స్పోర్ట్ ఖర్చు కూడా సరిపోవట్లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ చొరవ తీసుకొని చిన్నంబావి మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం కనీసం ఎకరకు 50,000/- రూ.లు ఇప్పించాలని అధికారులను రైతులు కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పంట నష్ట తీవ్రత 33 % శాతం కంటే ఎక్కువగా ఉన్న పంటలను స్థానిక అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. రిపోర్ట్ వచ్చిన వెంటనే వారు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఏవో మురళీధర్, మండల ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి. సుభహాన్ పాషా, హెచ్ఈఓ శిరీష, కొప్పునూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలారి వెంకటేశ్వర్లు, దేగ ప్రసాద్, గ్రామ రైతులు, యువకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెండేళ్లు పూర్తయిన తెలంగాణ ఉద్యోగుల వేతన సవరణ



**అగ్నిధారన్యూస్ నాగర్ కర్నూల్** తెలంగాణ రాష్ట్ర వేతన సవరణ కమిటీ నివేదిక కు రెండేళ్లు పూర్తికా వస్తున్న, ఇంకా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం , ప్రతిపాదనలతో సమగ్ర నివేదిక సిద్ధం చేసిన కమిటీ నుంచి స్వీకరించుటకు సిద్ధం గా లేని సందర్భాలు కనిపిస్తున్నాయి.టిఆర్టిఎఫ్ మునగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టం లేక కాలయాపన చేస్తుందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. 2023 జూన్ 30 మొదటి తెలంగాణ పిఆర్సి కాలంముగియగా ,అదే ఏడాది జూలై 1 నుంచి రెండో పిఆర్సి వర్తింపజేయాల్సి ఉన్నది గత ప్రభుత్వం ఐఏఎస్ రిటైర్డ్ ,అధికారి ఎన్ .శివశంకర్ చైర్మన్గా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి, రామయ్య సభ్యుడుగా రెండో పిఆర్సి కమిటీని నియమించిన సంగతి విది తమే,, ఆరు నెలల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉండగా 2024 ఏప్రిల్ 2తో గ డుగు ముగిసింది. కొన్ని అనివార్య కారణాలవల్ల కమిటీని ఆరు నెలలు పొడిగించారు. పిఆర్సి కమిటీ కి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు 51 %శాతం ఫిట్మెంట్ ప్రకటించాలని ప్రతిపాదించాయి. ... ప్రభుత్వానికి విజ్ఞప్తి... సరిగ్గా రెండేళ్లు పూర్తవుతున్నా సరే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కమిటీ గడువును ఆరు నెలలు పెంచినప్పటికీ నేటి వరకు కూడా పిఆర్సి ప్రతిపాదనలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకరించలేదు..సమర్పించడానికి ప్రభుత్వం అనుమతి కోరగా ,సుముఖంగా లేనీ సూచనలు కనిపిస్తున్నాయి.. ఈ ఉద్యోగ ఉపాధ్యాయులు ను నిరాశ గురి చేసే విధంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్న ప్రభుత్వంగా విశ్వసిస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల తరఫున వెంటనే పిఆర్సి కమిటి నుంచి నివేదికను స్వీకరించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి ని ప్రకటించాల్సిందిగా డిమాండ్ చేశారు.

# విధుల నుంచి తొలగింపు...

**అక్రమాలకు పాల్పడ్డ రొంపి కుంట పంచాయతీ కార్యదర్శి.**
**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్-29:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు.వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రోంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో నాయకంటి అనుమంతు అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ రాష్ట వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ గ్రామ నాయకులు చౌటి విజయ్ కుమార్, చౌటి రాములు, చౌటి ఆంజనేయులు, జోగు రమేష్, చౌటి బూరిగాళ్ల రమేష్, జంతుక యాదయ్య, చౌటి రవి, చౌటి మహేష్, బూరిగాళ్ల శ్రీశైలం, చౌటి లక్ష్మయ్య, మల్లేష్, చౌటి కుమార్, నాయకంటి రమేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**
**రెవెన్యూ శాఖ పని తీరు పై సమీక్ష**





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్-29:** భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ శాఖ పని తీరు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూ భారతి దరఖాస్తులు, సాధా బైనామా, మీ సేవా దరఖాస్తులు, ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితా, అసైన్మెంట్ భూముల సమస్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాధా బైనామా దరఖాస్తులను పరిశీలించి నిబంధనలు ప్రకారం అర్హత ఉన్నవాటికి పట్టా అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. 22ఏ రిజిస్టర్ సంబంధించి ప్రతి మండలంలో ప్రభుత్వ ఆస్తులు, దేవాదాయ భూముల, ఇతర రిజిస్ట్రేషన్ చేయకూడని భూముల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. మీ -సేవా ద్వారా వివిధ అవసరాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్లు నిర్ణిత సమయం లోగా వారికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎస్.ఐ.ఆర్ సంబంధించిన డెస్క్ పని శనివారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి జిల్లాలో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనుల పెండింగ్ భూ సేకరణ పై చర్చించారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు భూ సర్వే పనులు సకాలంలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పెండింగ్ భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రామగుండం మారేడు పాక ఆర్ అండ్ ఆర్ కాలనీ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య , సురేష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సీజన్‌లో క్రెడిట్ కార్డులదే హవా

దేశవ్యాప్తంగా ఈ ఏడాది పండుగ సీజన్‌కు కొనుగోళ్లలో రికార్డులు నమోదయ్యాయి. ముఖ్యంగా దీపా వళి సందర్భంగా చాలామంది క్రెడిట్ కార్డు కస్టమర్లు ఎక్కువ కొనుగోళ్లు జరిపారని ప్రముఖ డిజిటల్ మార్కెట్‌ప్లేస్ పైసాబజార్ సర్వేలో తేలింది. ముఖ్యంగా ఈ-కామర్స్ కంపెనీలు అందించిన సేల్స్, ఆఫర్ల కారణంగా 42 శాతం క్రెడిట్ కార్డు కస్టమర్లు రూ. 50,000కు పైగా ఖర్చు చేశారు. మరో 22 శాతం మంది రూ. 50,000 నుంచి రూ. లక్ష వరకు కొనుగోళ్లు నిర్వహించారని సర్వేలో తెలిపింది. ఈ కొనుగోళ్లలో క్రెడిట్ కార్డు ఆఫర్ల అత్యధికంగా ఉన్నాయి. 91 శాతం మంది క్రెడిట్ కార్డు ఆఫర్‌ల చుట్టూ జరిగాయి. 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే డిస్కౌంట్‌లు లేదా క్యాష్‌బ్యాక్ కోసం చూడకుండా షాపింగ్ చేశామని చెప్పారు. 13 శాతం మంది క్రెడిట్ కార్డు నుంచి రూ. 10,000 కంటే తక్కువ షాపింగ్ చేశారు. 21 శాతం మంది రూ. 10-25 వేలు, 24 శాతం మంది రూ. 25-50 వేలు, 22 శాతం మంది రూ. 50 వేల నుంచి రూ. లక్ష మధ్య షాపింగ్ చేశారు. రూ. లక్ష కంటే ఎక్కువ షాపింగ్ క్రెడిట్ కార్డు ద్వారా చేసినవారు 20 శాతం మంది ఉన్నారు. వీరిలో అత్యధికంగా గృహోపకరణాలు (25 శాతం), మొబైల్స్, గాడ్జెట్‌లు, ఇతర ఉత్పత్తులు (23 శాతం), దుస్తులు (22 శాతం) కొనేందుకు క్రెడిట్ కార్డును ఉపయోగించారు.

## టాటా గ్రూపులో ట్రస్టీగా మెహ్లి మిస్త్రీ పునఃనియామకానికి లభించని ఆమోదం




దివంగత రతన్ టాటా సన్నిహితుడు, వ్యాపారవేత్త మెహ్లి మిస్త్రీని టాటా ట్రస్టుల్లో ఎదురుదెబ్బ తగిలింది. టాటా ట్రస్టుల చైర్మన్ నోయెల్ టాటా, ఆయనకు సన్నిహితులుగా భావిస్తున్న మరో ఇద్దరు ట్రస్టీలు, ట్రస్టీగా మెహ్లి మిస్త్రీ పునఃనియామకాన్ని అడ్డుకున్నారు. ఈ పరిణామంతో టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీని నియంత్రించే దాతృత్వ విభాగంలో విభేదాలను మరింత పెంచిందని సంస్థ వర్గాలు చెబుతున్నాయి. టాటా గ్రూప్‌లో అంతర్గత విభేదాలున్నాయనే ఊహాగానాలకు ఇది మరింత ఊతమిచ్చినట్టు అయింది. టాటా గ్రూపునకు చెందిన కీలకమైన మూడు దాతృత్వ ట్రస్టులకు జీవితకాల ట్రస్టీగా తిరిగి నియమించడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించలేదు. ఈ నిర్ణయంతో మిస్త్రీకి టాటా ట్రస్టులతో సంబంధాలు తెగినట్టేనని తెలుస్తోంది. గత వారం టాటా ట్రస్ట్ సీఈఓ సర్ రతన్ టాటా ట్రస్టుతో పాటు సర్ దోరాబ్జీ టాటా ట్రస్ట్, బాయి హీరాబాయి జమ్షెడ్జీ టాటా నవ్సారీ ఛారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్‌కు ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీ నియామకాన్ని ప్రతిపాదించారు. దీనికి ట్రస్టీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్ వ్యతిరేకించారు.

అగ్నిధార

# పరిశుభ్ర గ్రామాలు తయారు చేయాలి




**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు.**

**నవంబర్ 1 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**

**పంచాయతీ శాఖ పని తీరు పై సమీక్ష**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, అక్టోబర్–29:** గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని ,నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల పరిమితి తొలగింపు..

# తగ్గనున్న ఈఎంఐ!



వేర్వేరు అవసరాల కోసం లోన్లు తీసుకునే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతుంది. అయితే.. ఇక్కడ లోన్లు తీసుకునే విషయంలో వడ్డీ రేట్లు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి ఫిక్స్‌డ్ రేటు లోన్లు, రెండోది ఫ్లోటింగ్ రేటు లోన్లు. ఫిక్స్‌డ్ రేటు అంటే.. లోన్ టెన్యూర్ మొత్తం అదే వడ్డీ రేటు వర్తిస్తుంది. ఫ్లోటింగ్ రేటు అంటే ఆర్బీఐ మధ్యలో రెపో రేటు సవరిస్తే.. సదరు బ్యాంకులు కూడా బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్లను సవరిస్తుంటాయి. దీనికి తగ్గట్లుగా బ్యాంకులు రుణ రేట్లను తగ్గించడం, పెరగడం చేస్తుంటాయి. అప్పుడు ఈఎంఐ ఇదివరకు వెంటనే తగ్గకపోయేది. ఇప్పుడు ఆర్బీఐ 2025, అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్ ప్రకటించింది. దీంతో కస్టమర్లకు భారీ ఉపశమనం దక్కనుంది. ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందో చూద్దాం. రుణాలపై వడ్డీ రేట్లను లెక్కించే విధానంలో స్ప్రెడ్ అనేది కీలక పాత్ర పోషిస్తుంది. ఇక్కడ స్ప్రెడ్ అంటే బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు. ఉదాహరణకు ఎంసీఎల్ఆర్, ఈబీఎల్ఆర్ వంటివి ఉంటాయి. ఆర్బీఐ రెపో రేటుకు అదనంగా బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేటు. ఇక్కడ బ్యాంక్ లాభాల మార్జిన్, నిర్వహణ ఖర్చులు, రుణ గ్రహీత క్రెడిట్ స్కోరు ఆధారంగా నిర్ణయించేటువంటి అంశాలు మొదలైనవి ఉంటాయి. అంతకుముందు క్రెడిట్ రిస్క్ ప్రీమియం కాని బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్లను మూడేళ్ల వరకు మార్చేందుకు వీల్లేదు. కానీ కొత్త మార్గదర్శకాల ప్రకారం.. మూడేళ్ల కంటే ముందుగానే తగ్గించేందుకు వీలు కల్పిస్తుంది. ఈ మార్పుతో ఫ్లోటింగ్ వడ్డీ రేటు రుణాలు తీసుకున్న వారికి తక్షణ ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది. ఇక్కడ ఆర్బీఐ రెపో రేటు తగ్గించిన వెంటనే.. బ్యాంకులు స్ప్రెడ్‌లోని ఈ వడ్డీ రేటు భాగాల్ని కూడా తగ్గించేందుకు వెసులుబాటు కలగడంతో .. ఆ ప్రయోజనం ఈఎంఐ తగ్గింపు రూపంలో వేగంగా రుణ గ్రహీతలకు చేరుతుంది. ఇంకా.. లోన్ తీసుకున్న తర్వాత రుణ గ్రహీతల క్రెడిట్ స్కోరు మెరుగుపడితే కూడా.. వారి క్రెడిట్ యోగ్యత ఆధారంగా.. వడ్డీ రేట్లను తగ్గించమని బ్యాంకుల్ని కోరొచ్చని కొత్త నిబంధనల్లో ఉంది. ఎంసీఎల్ఆర్ రుణాలపై వడ్డీ రేటు మార్చేందుకు.. 6–12 నెలల వరకు సమయం పట్టేది. ఇప్పుడు ఈ బదిలీ మరింత వేగవంతం అవుతుంది. అయితే ఈ మార్పు పూర్తిగా ఆటోమేటిక్‌గా జరగదు.

# గరీమా అగ్రవాల్‌కు ఆత్మీయ వీడ్కోలు



**సిద్దిపేట :** ఉత్తమ అధికారిగా ప్రజలకు సేవలందించడంలో గరీమ అగ్రవాల్ ఎప్పుడు ముందుంటారని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా బదిలీపై వెళ్లి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ కు కలెక్టరేట్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కే.హైమావతి బదిలీపై వెళ్లిన జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ చీరతో సన్మానించి మాట్లాడుతూ. నేను జిల్లా కలెక్టర్ గా వచ్చేటప్పుడు ముందుగానే గరీమ అగ్రవాల్ పరిపాలన దక్షత గురించి విన్నానని నేను కలెక్టర్ గా పనిచేస్తున్న ఈ నాలుగు నెలల కాలంలో పరిపాలనలో ఎంతో తోడ్పాటున అందించారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, వనమహోత్సవం, మంత్రుల పర్యటన, స్థానిక సంస్థల ఎన్నికల ప్రిపరేషన్ లతో పాటు ఏ పని చెప్పినా కాదు అనకుండా పనిచేశారని అన్నారు. రూల్స్ ప్రకారం విధులు నిర్వహించడంలో మంచి సామర్థ్యం ఉన్న గరీమ అగ్రవాల్ ఉత్తమమైన అధికారిగా ప్రజలకు సేవలందించడంలో ఎప్పుడు ముందుంటుందని అన్నారు. గరీమ అగ్రవాల్ భవిష్యత్తులో చేయబోయే అన్ని స్థాయిల విధులలో ఇక్కడిలాగే మంచి పేరు తెచ్చుకొని పేద ప్రజలకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. బదిలి పై వెళ్లిన జిల్లా అదనపు గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా సిద్దిపేట జిల్లాలో తనకు మంచి అనుబంధం మరియు మర్చిపోలేని స్మృతులు ఉన్నాయని అన్నారు. వృత్తిపరంగా దుబ్బాక రిటర్నింగ్ అధికారిక అసెంబ్లీ ఎన్నికలు, ఋతుప్రేమ, స్టీల్ బ్యాంక్, ప్రజాపాలన, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ గ్యారంటీ పథకాల అమలు, హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి లాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్లు ప్రశాంత్ పాటిల్, మను చౌదరి, కే. హైమావతి లతో మార్గదర్శకంలో పనిచేయడం పరిపాలనలో మంచి అనుభవాన్ని ఇచ్చిందని అన్నారు. వ్యక్తిగత జీవితంలో మా స్వస్థలానికి 700 కిలో మీటర్ల దూరంలో ఉన్నా అలాంటి ఫీలింగ్ కలుగ కుండా జిల్లా అధికారులు నాకు సీమంతం నిర్వహించడం, మంచి మనసు గల అధికారులతో, జిల్లా ప్రజలతో పనిచేయడం మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు అందరూ హార్ట్ ఫుల్ గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు బదిలీపై వెళ్లిన గరీమా అగ్రవాల్ ను సన్మానించి వారు జిల్లాలో అందించిన సేవలను కొనియాడి వారికి ఆమెతో గల వృత్తిపరమైన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో ప్రత్యేకమైన రుతుప్రేమ, స్టీల్ బ్యాంక్ లాంటి ప్రోగ్రాంలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించడంలో ఆమె పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, వివిధ శాఖ జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**ఖమ్మం :** మొంథా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరింది. ఖమ్మం పాత బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు చెరువును తలపించేలా మారింది. మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొణిజర్ల మండలం అంజనాపురం సమీపంలో నిమ్మవాగు రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తుంది. అక్కడ నుండి ప్రయాణిస్తున్న డీసీఎం వ్యామ్ వరదలో కొట్టుకుపోయింది. డ్రైవర్ కూడా గల్లంతైయ్యాడు. నగరంలోని బైపాస్ రోడ్డులో వరదనీరు భారీగా నిలిపోయింది. అనేక ప్రాంతాలకు వరద నీరు చేరింది.. మరోవైపు భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు..

## భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్**



**సిద్దిపేట :** మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ సూచించారు. జిల్లాలో వర్షాలతో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కాల్ చేయాలని సూచించారు 24 గంటలు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని అన్నారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి. జిల్లావ్యాప్తంగా చెరువులు కుంటలు, వాగులు, వంకలు, నిండి పొంగి పొర్లుతున్నాయి సంబంధిత గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని, జిల్లాలో కూడవెల్లి, మోయ తుమ్మెద వాగు శనిగరం చెరువు, కోమటి చెరువు, గజ్వేల్ పాండవుల, ఇతర చెరువులు వాగులు వంకలు నిండి ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసులకు సూచించారు. మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కావున అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్తింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరత ఉధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం అన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్కు ఓటేయాలనే ఉత్సాహం ఎవ్వరిలోనూ కనిపించడం లేదు

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్ లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ రెండేళ్ల నుంచి రాష్ట్రంలో అహనా పెళ్లంట సినిమా నడుస్తోంది. ఆ సినిమా తరహాలోనే కోడిని చూపించి.. అదే చికెన్ బిర్యాని. ఆ కోడి పేరే ఆరు గ్యారెంటీలు. నిన్న యూసఫ్గూడకు వెళ్లారు.. అదేదో పిలిచినట్లే రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లారు. మన సన్మానం మనమే చేపించుకోవడం అంటే అదే. నేను చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకుంటా అని నేనేమి చెప్పట్లేదు అని ఆ మీటింగ్ చివర్లో రేవంత్ రెడ్డే చెప్పేశారు. కాంగ్రెస్కు ఓటేయాలనే ఉత్సాహం ఎవ్వరిలోనూ కనిపించడం లేదు. రాష్ట్రంలో ధాన్యం పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదు. బోనస్ లేదు.. పెట్టుబడి సాయం లేదు.. విత్తనాలు లేవు.. ఎరువులు లేవు. ఎరువుల కోసం లైన్లో నిలబడి రైతు చనిపోయిన పరిస్థితి కూడా చూశామని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కూడా మోసం చేశారు. మంత్రులు అబద్ధాలు చెబితే కనీసం అతికేటట్లు కూడా లేవు. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేలు కూడా లేవు. యువతులకు స్కూటీ అన్నారు.. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని మాట తప్పారు. ఈ పైసలు ఎక్కడికి పోయాయని మహిళలు ఎదురు చూస్తున్నారు. ఫ్రీ బస్ అని చెప్పి మహిళలకు ఫ్రీ ఇచ్చి.. పురుషులకు రేట్లు పెంచారు. భార్యకు ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి ఆ డబ్బులు లాక్కుంటున్నారు. తులం బంగారం ఇచ్చే బాపతు కాదని మేం ముందే చెప్పాం.. అదే నిజమైంది. ఇందిరమ్మ రాజ్యం అని ఒక్క ఇల్లు కట్టలేదు కానీ.. వేలాది ఇళ్లు మాత్రం కూల్చేశారు. పెద్దల ఇల్లు కనిపించవు.. రేవంత్ రెడ్డి అన్న ఇల్లు కనిపించదు.. పేదల ఇల్లు కూలగొట్టేశారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్లో బీఆర్ఎస్ను గెలిపించాలని అన్నారు.

## విహెచ్పి ఆధ్వర్యంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు

**మంథని :** గోపాష్టమి ని పురస్కరించుకుని మంథని విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా గోపాష్టమి వేడుకలను నిర్వహించారు. గోవులకు పూలమాల వేసి హారతులు ఇచ్చి అరటి పండ్లు, పల్లి పిండి లాంటి ఆహారాన్ని తినిపించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గోవులను సంరక్షిస్తున్న గో యజమాని ఎడ్ల శంకర్ ని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విహెచ్పి నేతలు మాట్లాడుతూ ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు మొదటిసారిగా చెప్పులు లేకుండా గో సంరక్షణకు వెళ్ళాడని, ఆ రోజున తల్లి యశోద శ్రీకృష్ణుని చేతికి సంకల్ప దారాన్ని కట్టి కర్రలు మరియు నల్ల కమలం సమర్పించి గో సంరక్షణ కోసం అడవికి పంపిందన్నారు.ఆరోజు నుండే శ్రీకృష్ణుడిని గోపాల్ అని పిలుస్తారన్నారు. అయితే అలా శ్రీకృష్ణుడు వెళ్లిన రోజున కార్తీక శుక్లపక్ష అష్టమి తిథి ఉందని అప్పటి నుంచి ఈ తిథిని గోపాష్టమి అంటారని తెలిపారు. కార్తీక శుక్లపక్ష పాడ్యమి నుండి సప్తమి తిథి వరకు గోవర్ధన పర్వతానికి శ్రీకృష్ణుడు, గోరక్షకులు పూజ నిర్వహించారన్నారు. వాస్తవానికి భారతీయ సంస్కృతి అనేది గోసంస్కృతి యొక్క స్వరూపమని, హైందవ సంస్కృతిలో జరుపుకునే ప్రతి పండుగలలో గోవులను స్మరించుకుంటామన్నారు.

## తాజ్‌మహల్ వివాదం.. పరేష్ రావల్ సినిమాపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్!

బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ' ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు. అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.



## చిరంజీవి సినిమాలో నేను లేను.. 'మెగా 158' రూమర్స్‌పై మాళవిక మోహనన్ క్లారిటీ



మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' సినిమా ట్రైలర్ రిలీజ్



ఒకప్పుడు పెళ్లంటే పెళ్లి మాత్రమే. ఇప్పుడు పెళ్లి అంటే అంతకంటే ముందు చాలా ఉంటాయి. అందులో ప్రీ వెడ్డింగ్ షూట్ ఒకటి. ఇప్పుడు ఈ కాన్సెప్ట్‌పై తెలుగులో ఓ కామెడీ సినిమా తీశారు. అదే 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. మసూద మూవీ ఫేమ్ తిరువీర్ హీరోగా నటిస్తున్నాడు. టీనా శ్రావ్య హీరోయిన్. రాహుల్ శ్రీనివాస్ దర్శకుడు. నవంబర్ 7న మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్ లాంచ్ చేశారు. ఇది బాగానే నవ్విస్తోంది. ట్రైలర్ బట్టి చూస్తే.. పల్లెటూరిలో ఉండే హీరో ఓ ఫొటోగ్రాఫర్. ఓసారి ఓ జంటకు ప్రీ వెడ్డింగ్ షూట్ చేస్తాడు. అనుకుని పరిస్థితుల్లో షూట్ చేసిన ఫుటేజీ ఉన్న మెమొరీ కార్డ్ పోతుంది. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? ఈ గండం నుంచి హీరో ఎలా బయటపడ్డాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ అయితే నవ్విస్తోంది. కామెడీ కూడా సహజంగా కుదిరింది. మరి మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి? నవంబర్ 7న రష్మిక 'ద గర్ల్ ఫ్రెండ్', సుధీర్ బాబు 'జటాధర' చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. వీటితోపాటు ఈ సినిమా కూడా రానుంది. మరి మూడింటిలో ఏది ప్రేక్షకుల్ని అలరిస్తుందో చూడాలి. ఇదే తేదీన తమిళ డబ్బింగ్ బొమ్మ 'ఆర్యన్' కూడా తెలుగులో విడుదల కానుంది.



## స్పిరిట్‌లో ప్రభాస్.. యానిమల్ సీన్ రిపీట్ కానుందా?

రెబల్ స్టార్ ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. ఈ ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ గురించి టాలీవుడ్‌లో పలు రకాల రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెగ టాక్ వినిపించింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఇటీవలే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డేను పురస్కరించుకుని ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిలిం స్పిరిట్' అంటూ 1.31 నిమిషాల ఆడియో గ్లింప్స్ వదిలారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ గ్లింప్స్ రిలీజ్ చేశారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో క్రేజీ న్యూస్ వైరలవుతోంది. ఈ చిత్రం కోసం సందీప్ రెడ్డి వంగా బిగ్ ప్లాన్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. యానిమల్‌తో బోల్డ్ డైరెక్టర్‌గా ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి.. ప్రభాస్ స్పిరిట్‌లోనూ అదే పంథాను ఫాలో అవుతున్నట్లు అర్థమవుతోంది. అందుకే స్పిరిట్‌లోనూ బోల్డ్ సన్నివేశాలు ఉండనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మూవీలో ప్రభాస్ ఓ సీన్‌లో నగ్నంగా కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి.

గ్లింప్స్ డైలాగ్ వల్లే రూమర్స్..

ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ప్రకాశ్ రాజ్ చెప్పిన డైలాగ్.. ఈ వార్తకు బలం చేకూరుతోంది. ఖైదీని బట్టలూడదీసి టెస్టులకు పంపండి అనే చెప్పిన డైలాగ్‌తోనే టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ సినిమాలో నగ్నంగా కనిపించే ఛాన్స్ ఉందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఎందుకంటే సందీప్ రెడ్డి వంగా యానిమల్‌లో రణ్‌బీర్ కపూర్ ఓ సీన్‌లో న్యూడ్‌గా కనిపించారు. అదే పంథాను స్పిరిట్ విషయంలో ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే స్టార్ హీరోలతో బోల్డ్ సీన్స్ చేయించడం ఒక్క సందీప్ రెడ్డికే సాధ్యమని చెప్పొచ్చు. కాగా.. ఈ చిత్రంలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీతో బాలీవుడ్ భామ టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది.



## హీరోయిన్‌గా మహేష్ బాబు మేనకోడలు.. సంతోషం వ్యక్తం చేసిన మంజుల

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసురాలు రాబోతోంది. ఆమె మరెవరో కాదు కృష్ణ మనవరాలు, మంజుల కుమార్తె జాన్వీ స్వరూప్. త్వరలోనే సినీ రంగంలో అడుగుపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నటన, డాన్స్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన జాన్వీ ఇప్పటికే కొన్ని కథలను విన్నట్టు సమాచారం. వాటిలో ఒక ప్రాజెక్ట్ కోసం అధికారిక ఒప్పందం కూడా పూర్తయిందని తెలుస్తుంది. త్వరలోనే ఆమె డెబ్యూ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇక జాన్వీ తల్లి మంజుల ఘట్టమనేనికి హీరోయిన్ కావాలనే కోరిక ఉండేది. ఒకప్పుడు ఆమెను కథానాయికగా ప్రకటించినప్పటికీ, కృష్ణ అభిమానులు "ఆమెని మేము హీరోయిన్‌గా చూడలేం" అంటూ వ్యతిరేకించడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు. తరువాత మంజుల నిర్మాతగా, కొన్నిసార్లు నటిగా, అలాగే దర్శకురాలిగా కూడా ఇండస్ట్రీలో తన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె సినిమాల నుంచి కొంత దూరంగా ఉన్నారు. ఇప్పుడు అదే ఇంటి నుంచి మరో తరం తెరపైకి రావడానికి సిద్ధమవుతుండటంతో సినీ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. మరోవైపు కృష్ణ చిన్న కుమారుడు రమేష్ బాబు తనయుడు కూడా అజయ్ భూపతి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాడు. దీంతో ఘట్టమనేని కుటుంబం నుంచి కొత్త తరం ఇండస్ట్రీకి వస్తుండడంపై ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిమానులు ఇప్పుడు మహేష్ బాబు పిల్లలు గౌతమ్, సితార ఎప్పుడు సినిమాల్లోకి వస్తారోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. అయితే మంజుల తన కుమార్తె హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. ఒకప్పుడు"నీవు హీరోయిన్‌గా ఎందుకు?"అని ప్రశ్నించినవారే ఇప్పుడు"నీ కుమార్తె సినిమాల్లో రావాలి"అని ప్రోత్సహిస్తున్నారని ఆమె చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తె చిరునవ్వే తన ప్రార్థనలకు సమాధానం అని మంజుల ఘట్టమనేని సంతోషంగా తెలియజేసింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com